ప్రకటన కర్తలకు,పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి
11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 1 సంచిక : 27 పేజీలు : 8+8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : హైదరాబాద్ మంగళవారం 9 డిసెంబర్ 2025 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE : 27 PAGES : 8+8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : HYDERABAD TUE 9 DECEMBER 2025 PRICE : 1/- RS

Simultaneously Published form : Hyderabad, Thadepalligudem, Dr. B.R. Ambedkar Konasema Dist, Narasarao Peta,Bapatla,Visakhapatnam,Kakinada,Ongole, Kadapa,,SPSR Nellore, Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari, Eluru,Guntur, Tirupati,Chittor,Kurnool,Anantapur







# అభివృద్ధి లక్ష్యాలకు తిరుగులేని..! ‘తెలంగాణ రైజింగ్’..

## దేశంలోనే ఉత్తమ రాష్ట్రంగా ఎదగాలన్నదే మా లక్ష్యం:రేవంత్‌రెడ్డి..

- 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీ లక్ష్యం
- మూడు జోన్లుగా రాష్ట్రాభివృద్ధి చేస్తాం
- క్యూర్, ప్యూర్, రేర్ విభాగాలుగా విభజించాం
- జపాన్, జర్మనీ, చైనా, సౌత్ కొరియా మాకు పోటీ
- గ్లోబల్ సమ్మిట్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### క్యూర్,ప్యూర్, రేర్ మోడల్ తో తెలంగాణ ముందుకెళ్తోంది:డిప్యూటీ సీఎం భట్టి

**హైదరాబాద్ పెన్ పవర్:**క్యూర్ , ప్యూర్, రేర్ మోడల్ తో తెలంగాణ అభివృద్ధిలో ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. భారత్ ఫ్యూచర్ సిటీ లో జరిగిన గ్లోబల్ సమ్మిట్ లో మాట్లాడిన భట్టి.. ప్రపంచ దృష్టిని ఆకర్షించేలా ఏర్పాట్లు చేశామన్నారు. కేవలం పెట్టుబడులు ఆకర్షించడానికి సమ్మిట్ పెట్టలేదు.. మా విజన్ ఏంటో అందరికీ వివరిస్తామన్నారు భట్టి. క్యూర్ , ప్యూర్, రేర్ మోడల్ తో తెలంగాణ అభివృద్ధిలో ముందుకు సాగుతోందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు.

వివరాలు 2లో..




# ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2025’... మొదటిరోజు రూ.1.88 లక్షల కోట్ల ఒప్పందాలు

- డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ సహా వివిధ రంగాల్లో పెట్టుబడులు
- డీప్ టెక్నాలజీ రంగంలో రూ.75 వేల కోట్ల పెట్టుబడులు
- ఏరోస్పేస్, డిఫెన్స్ రంగాల్లో రూ.19,350 కోట్ల పెట్టుబడులు



**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ‘తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్–2025’ మొదటి రోజున భారీగా అవగాహన ఒప్పందాలు (ఎంవోయూలు) కుదిరాయి. రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం, ఫ్యూచర్ సిటీలో జరిగిన ఈ సదస్సులో వివిధ కంపెనీలతో రూ.1.88 లక్షల కోట్ల మేర ప్రభుత్వం ఒప్పందాలు కుదుర్చుకుంది. డీప్ టెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్ సహా వివిధ రంగాల్లో ఆయా కంపెనీలు పెట్టుబడులకు ముందుకు వచ్చాయి. డీప్ టెక్నాలజీ రంగంలో రూ.75 వేల కోట్లు, గ్రీన్ ఎనర్జీ రంగంలో రూ.27 వేల కోట్లు, పునరుత్పాదక రంగంలో రూ.39,700 కోట్లు,
ఏరోస్పోస్, డిఫెన్స్ రంగాల్లో రూ.19,350 కోట్లు, ఏవియేషన్ రంగంలో జీఎంఆర్ గ్రూపుతో రూ.15 వేల కోట్లు, తయారీ రంగంలో రూ.13,500 కోట్లు, ఉక్కు రంగంలో రూ.7 వేల కోట్లు, టెక్స్‌టైల్స్ రంగంలో రూ.4 వేల కోట్ల మేర ఒప్పందాలు కుదిరినట్లు ప్రభుత్వం వెల్లడించింది.

# హైదరాబాద్ దేశానికి అతిపెద్ద ఆర్థిక కేంద్రం

**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ దేశానికి అతిపెద్ద ఆర్థిక కేంద్రం అన్నారు కేంద్ర మంంత్రి కిషన్ రెడ్డి. బ్రాండ్ ఇమేజ్ హైదరాబాద్ ను బిల్డ్ చేస్తున్నట్లు చెప్పారు. సోమవారం (డిసెంబర్ 08) భారత్ ఫ్యూచర్ సిటీలో ఏర్పాటు చేసిన తెలంగాణ రైజింగ్ 2047 గ్లోబల్ సమ్మిట్ ప్రసంగించారాయన.



వివరాలు 2లో..

# హైదరాబాదులో పట్టపగలు రియల్టర్ దారుణ హత్య

- మల్కాజ్‌గిరిలో రియల్టర్ దారుణ హత్య
- ద్విచక్రవాహనంపై వెళుతుండగా కాల్పులు, కత్తులతో దాడి
- మృతుడు ధూల్‌పేట్‌కు చెందిన హిస్టరీ షీటర్ వెంకటరత్నంగా గుర్తింపు
- పాతకక్షల కారణంగానే హత్య జరిగిందని పోలీసుల అనుమానం



**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ నగరంలో దారుణ హత్య జరిగింది. నేర చరిత్ర కలిగిన ఓ రియల్టర్‌ను గుర్తుతెలియని వ్యక్తులు సోమవారం పట్టపగలే అత్యంత కిరాతకంగా హత్య చేశారు. మల్కాజ్‌గిరి సమీపంలోని సాకేత్ కాలనీలో ఈ ఘటన చోటుచేసుకుంది.జవహర్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఫోస్టర్ బిల్‌బాంగ్ స్కూల్ సమీపంలో వెంకటరత్నం అనే రియల్టర్ తన ద్విచక్రవాహనంపై వెళుతుండగా, దుండగులు అతడిని వెంబడించారు. వాహనంలో వచ్చిన నిందితులు మొదట వెంకటరత్నంపై కాల్పులు జరిపి, ఆ తర్వాత కత్తులతో విచక్షణారహితంగా నరికి చంపారు. దీంతో అతను అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. పట్టపగలే జరిగిన ఈ హత్యతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు.సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. సంఘటనా స్థలంలో ఒక పదునైన ఆయుధాన్ని స్వాధీనం చేసుకున్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో కేసు నమోదు చేసి, సమీపంలోని సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా నిందితులను

వివరాలు 2లో..

# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ.. రూ.3 కోట్ల రివార్డున్న కమాండర్ లొంగుబాటు



- ఛత్తీస్‌గఢ్‌లో 11 మంది మావోయిస్టుల లొంగుబాటు
- రూ.3 కోట్ల రివార్డు ఉన్న మావోయిస్టు నేత రాంధెర్ లొంగుబాటు
- ఎంఎంసీ జోన్ బాధ్యతలు చూస్తున్న రాంధెర్

**పెన్ పవర్ డెస్క్:**మావోయిస్టు ఉద్యమానికి మరో భారీ ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో

వివరాలు 2లో..

# ఇండిగో ప్రయాణికులకు రూ.827 కోట్ల రిఫండ్





- మిగిలిన వారికి డిసెంబర్ 15 లోగా చెల్లింపులు జరుపుతామని వెల్లడి
- డిసెంబర్ 1 నుంచి 7 వరకు 5,86,705 టిక్కెట్లు రద్దు
- రూ.570 కోట్లు ప్రయాణికులకు అందినట్లు ప్రకటన

**పెన్ పవర్ డెస్క్:**విమాన సర్వీసులు నడపలేక తీవ్ర సంక్షోభం ఎదుర్కొం టున్న ఇండిగో ఎయిర్ లైన్స్ ఇప్పటివరకు పలువురు ప్రయాణికులకు రూ.827 కోట్లు రిఫండ్ చేసింది. మిగిలిన వారికి

వివరాలు 2లో..

# తెలంగాణ హైకోర్టులో ఐఏఎస్ ఆమ్రపాలికి చుక్కెదురు




- తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే
- ఆమ్రపాలిని ఏపీకి కేటాయిస్తూ అక్టోబర్‌లో డీవోపీటీ ఉత్తర్వులు
- క్యాట్‌లో సవాల్ చేయడంతో అమ్రపాలికి అనుకూలంగా ఉత్తర్వులు
- క్యాట్ ఉత్తర్వులను హైకోర్టులో అప్పీల్ చేసిన డీవోపీటీ

**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణ రాష్ట్రానికి చెందిన ఐఏఎస్ అధికారిణి ఆమ్రపాలికి హైకోర్టులో ఎదురుదెబ్బ తగిలింది. ఆమెను తెలంగాణ రాష్ట్రానికి కేటాయిస్తూ క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే విధించింది. ఆమ్రపాలిని

వివరాలు 2లో..

# ‘తాగుబోతుల తెలంగాణ’గా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు

- రెండేళ్ల కాంగ్రెస్ పాలన పూర్తిగా విఫలమైందని హరీశ్ రావు విమర్శ
- రుణమాఫీపై సీఎం రేవంత్ రెడ్డికి రాజీనామా సవాల్
- ఫార్మా సిటీ, మెట్రో వంటి ప్రాజెక్టులను రద్దు చేశారని ఆరోపణ




**హైదరాబాద్ పెన్ పవర్:**తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం రెండేళ్ల పాలనలో ప్రజలకు మొండి చేయి చూపిందని, పాలన పూర్తిగా ఆగమాగంగా ఉందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు విమర్శించారు. పూర్తిస్థాయి రుణమాఫీ జరిగిందని నిరూపిస్తే తాను రాజీనామాకు సిద్ధమని... నిరూపించలేకపోతే రాజీనామాకు సీఎం రేవంత్ రెడ్డి సిద్ధమా? అని సవాల్ విసిరారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.రెండేళ్ల పాలన అనేది ప్రభుత్వ పనితీరుకు గీటురాయిలాంటిదని, కానీ ఈ ప్రభుత్వం నిస్సారంగా, నిరర్థకంగా మిగిలిపోయిందని హరీశ్ రావు దుయ్యబట్టారు. “ఈ రెండేళ్లలో ఆత్మస్తుతి, పరనింద తప్ప కాంగ్రెస్ చేసిందేమీ లేదు.

వివరాలు 2లో..

# చరిత్రలో తొలిసారి ట్రిలియన్ డాలర్లు దాటిన చైనా వాణిజ్య మిగులు

- అమెరికాకు భారీగా పడిపోయిన చైనా ఎగుమతులు
- యూరప్, ఆస్ట్రేలియాకు గణనీయంగా పెరిగిన ఎగుమతులు
- చైనాపై టారిఫ్‌లు విధించే అవకాశం ఉందని ఫ్రాన్స్ హెచ్చరిక



**హైదరాబాద్ పెన్ పవర్:**అమెరికాతో వాణిజ్య యుద్ధం కొనసాగుతున్నప్పటికీ చైనా సరికొత్త చరిత్ర సృష్టించింది. ఆ దేశ వార్షిక వాణిజ్య మిగులు చరిత్రలో తొలిసారిగా 1 ట్రిలియన్ డాలర్ల మార్కును దాటింది. అమెరికాకు ఎగుమతులు భారీగా పడిపోయినప్పటికీ, ఇతర దేశాలకు రికార్డు స్థాయిలో ఉత్పత్తులను ఎగుమతి చేయడం ద్వారా చైనా

వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# చంద్రబాబు బాటలోనే.. రేవంత్ రెడ్డి!
## గ్లోబల్ సమ్మిట్ పై ఆసక్తికర చర్చ

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ విజయవంతం కావాలని ఏపీ సీఎం ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఈ సదస్సు తెలంగాణా రాష్ట్ర అభివృద్ధికి, పురోగతికి, ఆవిష్కరణలకు వేదిక కావాలని ఆకాంక్షిస్తున్నానని ఎక్స్ లో పోస్టు చేశారు. సీఎం చంద్రబాబు చేసిన పోస్టుపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా ప్రతిస్పందించారు. చంద్రబాబు ధన్యవాదాలు తెలిపారు. నిజానికి ఈ సమ్మిట్ కు చంద్రబాబు కూడా హాజరవుతారా? అనే చర్చ తొలుత జరిగింది. దేశంలోని మిగతా రాష్ట్రాల సీఎంలతోపాటు ఏపీ సీఎం చంద్రబాబుకు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ కు ప్రభుత్వం ఆహ్వానం పంపింది. మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి స్వయంగా చంద్రబాబును కలిసి ఆహ్వానం పలికారు.ఇద్దరు ముఖ్యమంత్రుల మధ్య ఉన్న సాన్నిహిత్యం కారణంగా చంద్రబాబు తెలంగాణ సమ్మిట్ కు హాజరవుతారా? అనే చర్చ జరిగింది. కానీ, ఆయన మాత్రం ట్విటర్ లో శుభాకాంక్షలు చెబుతూ, రాష్ట్ర అభివృద్ధిని కోరుకుంటున్నట్లు ట్వీట్ చేశారు. దీంతో ఆయన రావడం లేదని స్పష్టమైంది. ఇక సీఎం హోదాలో రేవంత్ రెడ్డి మొదటిసారిగా భారీ స్థాయిలో అంతర్జాతీయ ఆర్థిక సదస్సు నిర్వహిస్తున్నారు. ఇలాంటి సదస్సులు నిర్వహణ, వాటిలో పాల్గొనడం అంటే ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబే ముందుగా గుర్తుకు వస్తారు. ఆయన సీఎం అయ్యేక ముఖ్యమంత్రులు దావోస్ ఆర్థిక సదస్సుకు వెళ్లడం ప్రారంభమైందని పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

గత నెలలో సీఐఐ భాగస్వామ్య సదస్సు నిర్వహించిన చంద్రబాబు మరోసారి తన బ్రాండ్ నిలబెట్టుకోగా, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాత్రం తొలిసారి చేసిన ప్రయత్నంలోనే ఆకట్టుకున్నారని అంటున్నారు.

ఈ విషయంలో చంద్రబాబును మించిన స్థాయిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఏర్పాట్లు చేసిందని ప్రశంసలు అందుకుంటున్నారు. ఏపీలో చంద్రబాబు ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నట్లే 2047 నాటికి తెలంగాణలోనూ 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ కోసం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పనిచేస్తోందని ఈ సదస్సు ద్వారా వెల్లడైంది.

నిజానికి తెలుగు రాష్ట్రాల సీఎంలు అయిన చంద్రబాబు, రేవంత్ రెడ్డి ఎప్పుడూ మీడియా దృష్టిని ఆకర్షిస్తుంటారు. ఆ ఇద్దరి మధ్య బంధం రాజకీయానికి అతీతంగా వ్యాఖ్యానిస్తుంటారు. అందుకే ఆ ఇద్దరు ఎక్కడ కలిసినా, ఏ కార్యక్రమం చేసినా మీడియాలో ప్రత్యేక చర్చ జరుగుతుంది. ఇద్దరి మధ్య పోలికలు, తేడాలపై డిబేట్ జరుగుతుంటుంది. ఇప్పుడు తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ పైనా అదేరకమైన విశ్లేషణలు వినిపిస్తుండటం గమనార్హం. ఏపీతో పోల్చుకుంటే తెలంగాణ రాష్ట్రం ఆర్థికంగా పరిపుష్టి సాధించినా, ఇంకా మెరుగైన స్థితిలో ఉండాలనే ఆశయంతో గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తోంది. మరోవైపు ఏపీ కూడా ప్రతి నెలా పెట్టుబడి ప్రోత్సాహక సమావేశాలు నిర్వహిస్తూ పెట్టుబడుల వేట సాగిస్తోంది. ఈ నేపథ్యంలో ఇరు రాష్ట్రాల మధ్య మంచి పోటీ నడుస్తోందని అంటున్నారు.

# అభివృద్ధి లక్ష్యాలకు తిరుగులేని..! 'తెలంగాణ రైజింగ్'..

హైదరాబాద్: కొత్త రాష్ట్రమైన తెలంగాణ అభివృద్ధిలో దూసుకుపోతోందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. 2047కు సరికొత్త లక్ష్యాలు నిర్దేశించుకొని ముందుకు సాగుతున్నామన్నారు. 2047 నాటికి తెలంగాణ 3 ట్రిలియన్ డాలర్ల ఎకానమీగా ఎదగాలనేదే తమ ఆశయమన్నారు. ఫ్యూచర్ సిటీలో నిర్వహిస్తున్న ' తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్' ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. పారిశ్రామికవేత్తలు, ఆర్థికవేత్తల నుంచి ఆలోచనలు, అభిప్రాయాలు ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. కేంద్ర ప్రభుత్వం కూడా 2047 నాటికి 30 ట్రిలియన్ డాలర్ల ఎకానమీని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. దేశ జీడీపీలో తెలంగాణ వాటా 10శాతం ఉండాలనేది తమ ఆశయమన్నారు.

గ్వాంగ్‌డాంగ్ నమూనా అమలు చేయదలిచాం

" లక్ష్యం పెద్దది అయినప్పటికీ కష్టపడి సాధిస్తామనే నమ్మకం మాకుంది. అందరి సహకారంతో మా లక్ష్యాన్ని అందుకుంటాం. సోనియా గాంధీ, మన్మోహన్ సింగ్ నేతృత్వంలో తెలంగాణ కల సాకారమైంది. దేశంలోనే తెలంగాణ కొత్త రాష్ట్రం. దేశ జనాభాలో 2.9 శాతమే ఉన్నా.. 5 శాతం ఆదాయం ఇస్తున్నాం. ఏ రాష్ట్రం చేయని విధంగా రాష్ట్రాన్ని 3 జోన్లుగా విభజించాం. వాటిని సేవ, తయారీ, వ్యవసాయ రంగాలకు కేటాయించాం. క్యూర్, ప్యూర్, రేర్ జోన్లుగా పిలుచుకుంటున్నాం. చైనాలోని గ్వాంగ్‌డాంగ్ ప్రావిన్స్ స్ఫూర్తిగా ముందుకెళ్తున్నాం.

అది 20 ఏళ్లలోనే అత్యధిక పెట్టుబడులు సాధించింది. ఇక్కడ కూడా గ్వాంగ్‌డాంగ్ నమూనా అమలు చేయదలిచాం. చైనా, జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా, సింగపూర్ మాకు ఆదర్శం" అని రేవంత్‌రెడ్డి అన్నారు.

**చైనాలోని గ్వాంగ్ డాంగ్ బాటలో తెలంగాణ**

చైనాలోని గ్వాంగ్ డాంగ్ ప్రావిన్స్ ను ఆదర్శంగా తీసుకుంటున్నట్లు చెప్పారు సీఎం రేవంత్. 20 ఏళ్లుగా అత్యధిక పెట్టుబడులు, ఉత్పత్తితో చైనాను లీడ్ చేస్తుందన్నారు. అదే విధంగా తెలంగాణను ముందుకు తీసుకెళ్లాలని అనుకుంటున్నట్లు చెప్పారు. సోమవారం (డిసెంబర్ 08) భారత్ ఫ్యూచర్ సిటీలో ప్రారంభమైన గ్లోబల్ సమ్మిట్ లో ప్రసంగించిన సీఎం.. తెలంగాణ పోటీ చైనా, జపాన్ ల దేశాలతోనని అన్నారు. 2047 నాటికి సరికొత్త లక్ష్యాలతో ముందుకెళ్లనున్నట్లు చెప్పారు సీఎం రేవంత్.

రాష్ట్రాన్ని మూడు ఆర్థిక జోన్లుగా విభజించి, అభివృద్ధిని వికేంద్రీకరించేందుకు 'తెలంగాణ రైజింగ్- 2047' పేరుతో విజన్ డాక్యుమెంట్‌ను విడుదల చేస్తామన్నారు. ఓఆర్‌ఆర్ లోపలి ప్రాంతాన్ని 'క్యూర్ (కోర్ అర్బన్)'గా, ఓఆర్‌ఆర్%-%-ట్రిపుల్?ఆర్ మధ్య ప్రాంతాన్ని 'ప్యూర్ (పెరీ అర్బన్)'గా, ట్రిపుల్?ఆర్ అవతలి నుంచి తెలంగాణ సరిహద్దు వరకు ప్రాంతాన్ని 'రేర్ (రూరల్ అగ్రికల్చరల్)'గా వర్గీకరిస్తున్నామని వివరించారు. మహిళలు, రైతులు, యువత, వివిధ సామాజిక వర్గాల ప్రజలందరినీ దృష్టిలో పెట్టుకొని ఈ విజన్ డాక్యుమెంట్? రెడీ చేశామని తెలిపారు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ ను గవర్నర్ ప్రారంభించారు. 2025 డిసెంబర్ 08 నుంచి రెండు రోజుల పాటు ఫ్యూచర్ సిటీ వేదికగా జరగనున్న ఈ మెగా ఆర్థిక సదస్సును గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ ప్రారంభించారు. ఈ సమ్మిట్ కు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్, నోబెల్ గ్రహీత కైలాశ్ సత్యార్థి, దేశ విదేశాలకు చెందిన పారిశ్రామిక వేత్తలు, సినీ, రాజకీయ ప్రముఖులు హాజరయ్యారు.

2047 నాటికి రాష్ట్రాన్ని గ్లోబల్ పవర్ హౌస్‌గా మార్చాలన్న విజన్‌తో ఈ సదస్సును నిర్వహిస్తున్నారు. అత్యంత ఆధునిక హంగులతో కూడిన వేదికలు, డిజిటల్ టన్నెళ్లు, తెలంగాణ సంస్కృతిని ప్రతిబింబించే అలంకరణలు అతిథులకు స్వాగతం పలుకుతున్నాయి.. రాష్ట్రంలోని అపారమైన అవకాశాలను వివరించి, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం, రాష్ట్రానికి పెద్దఎత్తున పెట్టుబడులను సాధించడమే ప్రధాన అజెండాగా ఈ సమిట్? నిర్వహిస్తున్నారు. దాదాపు మూడు వేల మంది దేశ, విదేశీ ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు.

# హైదరాబాద్ దేశానికి అతిపెద్ద ఆర్థిక కేంద్రం

- మొదటి పేజి తరువాయి

హైదరాబా కేవలం స్టేట్ క్యాపిటల్ కాదని.. ఇండియా ఎకానమీకి పిల్లర్ అని ఈ సందర్భంగా అన్నారు.రాష్ట్రాల అభివృద్ధికి కేంద్రం సహకరిస్తుందని.. కేంద్రం గోల్ వికసిత్ భారత్ అని.. అందులో రాష్ట్రాల పాత్ర కీలకమని అన్నారు. అన్ని రాష్ట్రాలు పాత్రతోనే వికసిత్ భారత్ సాధ్య అవుతుందన్నారు. ఈ సమ్మిట్ కు మోదీ ఇచ్చిన సందేశం ఇది అని తెలిపారు. హైదరాబాద్ ఐటీ, ఫార్మా లో టాప్ ప్లేస్ లో ఉందన్నారు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి. మొబైల్ మ్యానిఫ్యాక్చరింగ్ ఇండియా రెండో ప్లేస్ లో ఉందన్నారు. వికసిత్ భారత్ లో భాగంగా కేంద్రం ముందుకెళ్తోందని అన్నారు. అందులో భాగంగా నేషనల్ హైవేలను 65 శాతం పెంచామని తెలిపారు. విమానాశ్రయాలను డబుల్ చేశామన్నారు. వెయ్యి కిలోమీటర్ల వరకు మెట్రో నిర్మించామని.. గ్రీన్ ఫీల్డ్ హైవేలను అప్ గ్రేడ్ చేస్తున్నామని తెలిపారు.తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నందుకు తెలంగాణ ప్రభుత్వాన్ని అభినందిస్తున్నానని అన్నారు కిషన్ రెడ్డి. గ్లోబల్ సమ్మిట్ ప్రపంచ దేశాలను ఆకర్శిస్తుందన్నారు. హైదరాబాద్, తెలంగాణ గెలుపు భారత్ గెలుపు అని ఈ సందర్భంగా చెప్పారు.

# 'తాగుబోతుల తెలంగాణ'గా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు

- మొదటి పేజి తరువాయి

మా ప్రభుత్వం రాగానే మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ వంటి పథకాలు తెచ్చాం. కానీ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన ప్రజా దర్బార్ కూడా ఇప్పుడు అమలు కావడం లేదు. కేసీఆర్ తెచ్చిన మెట్రో రైలు, ఫార్మా సిటీ వంటి కీలక ప్రాజెక్టులను రద్దు చేయడం మినహా వీరేమీ చేయలేదు" అని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్ర ఆదాయం కూడా పూర్తిగా తగ్గిపోయిందని ఆరోపించారు.రైతుల సమస్యలపై హరీశ్ రావు తీవ్రంగా స్పందించారు. "మక్కలు కొని 50 రోజులు దాటినా రైతులకు ఇంకా డబ్బులు ఇవ్వలేదు. రైతులకు బేడీలు వేసిన ఈ ప్రభుత్వం రైతు సంక్షోభ ప్రభుత్వం. ఉద్యోగ నోటిఫికేషన్లు ఇవ్వకుండా మద్యం దుకాణాలకు నోటిఫికేషన్లు ఇచ్చి రాష్ట్రాన్ని 'తాగుబోతుల తెలంగాణ'గా మార్చేందుకు రేవంత్ రెడ్డి ప్రయత్నిస్తున్నారు" అని విమర్శించారు. ప్రభుత్వం కాంట్రాక్టర్లకు బిల్లులు అడిగితే విజిలెన్స్, ఏసీబీ దాడులు చేయిస్తోందని ఆరోపించారు.

గ్లోబల్ సమ్మిట్‌ను "గోబెల్స్ సమ్మిట్" అని ఎద్దేవా చేశారు. "గతంలో దావోస్ వెళ్లి డొల్ల కంపెనీలతో ఒప్పందాలు చేసుకుని రేవంత్ నవ్వులపాలయ్యారు. ఇప్పుడు గ్లోబల్ సమ్మిట్ జరుగుతున్న భూమి, ఫార్మా సిటీ కోసం సేకరించిన 13 వేల ఎకరాల భూమి బీఆర్ఎస్ హయాంలో సమీకరించినదే. అందులో రేవంత్ చెమట చుక్క కూడా లేదు" అని అన్నారు. కేసీఆర్ యువత ఉద్యోగాల కోసం ఆలోచిస్తే, రేవంత్ ఆ భూములను తన అనుయాయులకు పంచిపెడుతున్నారని ఆరోపించారు. రెండో ఏడాది పాలన "పెనంలోంచి పొయ్యిలో పడినట్లు ఉంది" అని, మూడో ఏడాది ఏమవుతుందో చూడాలని వ్యాఖ్యానించారు.

# తెలంగాణ హైకోర్టులో ఐఏఎస్ ఆమ్రపాలికి చుక్కెదురు

- మొదటి పేజి తరువాయి

ఆంధ్రప్రదేశ్‌కు కేటాయిస్తూ అక్టోబరులో డీవోపీటీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ ఉత్తర్వులను ఆమె క్యాట్‌లో సవాల్ చేశారు. దీంతో ఆమెను తెలంగాణకు కేటాయిస్తూ క్యాట్ ఉత్తర్వులు జారీ చేసింది.క్యాట్ ఇచ్చిన ఉత్తర్వులపై డీవోపీటీ హైకోర్టులో అప్పీల్ చేసింది. విచారణ జరిపిన ఉన్నత న్యాయస్థానం, క్యాట్ ఉత్తర్వులను నిలిపివేస్తూ మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. దీనిపై కౌంటర్ దాఖలు చేయాలని ఆమ్రపాలి తరఫు న్యాయవాదిని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను ఆరు వారాలకు వాయిదా వేసింది.

# మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ.. రూ.3 కోట్ల రివార్డున్న కమాండర్ లొంగుబాటు

- మొదటి పేజి తరువాయి

11 మంది మావోయిస్టులు పోలీ సుల ఎదుట లొంగిపోయారు. లొంగిపోయిన వారిలో మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడు, రూ.3 కోట్ల రివార్డు ఉన్న కీలక నేత రాంధేర్ కూడా ఉండటం గమనార్హం.రాంధేర్ చాలాకాలంగా ఎంఎంసీ (మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్) జోన్‌లో అత్యంత క్రియాశీలకంగా వ్యవహరిస్తున్నారు. గతంలో మిళింద్ తెల్టుంబే మరణించిన తర్వాత ఆయన ఎంఎంసీ బాధ్యతలను స్వీకరించారు. ఈ జోన్‌లో పార్టీ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న రాంధేర్ లొంగుబాటును పోలీసులు కీలక విజయంగా పరిగణిస్తున్నారు.

తాజాగా రాంధేర్ లొంగుబాటుతో మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల సరిహద్దు ప్రాంతాలు దాదాపుగా నక్సల్స్ రహితంగా మారాయని అధికారులు భావిస్తున్నారు. ఇది భద్రతా బలగాలకు వ్యూహాత్మకంగా ఎంతో మేలు చేస్తుందని విశ్లేషిస్తున్నారు. ఇటీవలి కాలంలో వివిధ రాష్ట్రాల్లో మావోయిస్టులు పెద్ద సంఖ్యలో లొంగిపోతున్న విషయం తెలిసిందే.

## హైదరాబాదులో పట్టపగలు
# రియల్టర్ దారుణ హత్య

- మొదటి పేజి తరువాయి

గుర్తించేందుకు ప్రయత్నిస్తున్నారు.

మృతుడు వెంకటరత్నం నగరంలోని ధూల్‌పేట్‌కు చెందిన హిస్టరీ షీటర్ అని, గతంలో జరిగిన జంట హత్యల కేసులో నిందితుడని పోలీసులు తెలిపారు. ఆ హత్యలకు ప్రతీకారంగానే ఈ దాడి జరిగి ఉండవచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు.

# క్యూర్,ప్యూర్, రేర్ మోడల్ తో తెలంగాణ ముందుకెళ్తోంది:డిప్యూటీ సీఎం భట్టి

- మొదటి పేజి తరువాయి

తెలంగాణ అభివృద్ధికి అనేక లక్ష్యాలతో మా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ఒక్కో అంశంపై ఒక్కో ప్రణాళికతో ముందుకెళ్తున్నామన్నారు. విద్యుత్ సంస్కరణల వంటి అనేకమైన సంస్కరణలు తీసుకురాబోతున్నాం.. తెలంగాణ విజన్‌కు సహకరించాలని విపక్షాలను కోరుతున్నామన్నారు. విజన్ డాక్యుమెంట్ రూపకల్పన తర్వాత కూడా మా యాక్షన్ ప్లాన్స్ సిద్ధంగా ఉన్నాయన్నారు డిప్యూటీ సీఎం భట్టి.

## చరిత్రలో తొలిసారి ట్రిలియన్ డాలర్లు
# దాటిన చైనా వాణిజ్య మిగులు

- మొదటి పేజి తరువాయి

ఈ ఘనత సాధించింది.చైనా జనరల్ అడ్మినిస్ట్రేషన్ ఆఫ్ కస్టమ్స్ ఈరోజు విడుదల చేసిన గణాంకాల ప్రకారం, ఈ ఏడాది తొలి 11 నెలల్లో చైనా వాణిజ్య మిగులు 1.08 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఒక్క నవంబర్‌లోనే ఎగుమతులు గతేడాదితో పోలిస్తే 5.9 శాతం పెరిగాయి. ఇదే సమయంలో అమెరికాకు ఎగుమతులు 28.6 శాతం తగ్గి 33.8 బిలియన్ డాలర్లకు పరిమితమయ్యాయి.అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ రెండోసారి అధికారంలోకి వచ్చాక విధించిన భారీ టారిఫ్‌లతో అమెరికా మార్కెట్‌కు గండిపడింది. అయితే, చైనా ఎగుమతిదారులు యూరోపియన్ యూనియన్, ఆస్ట్రేలియా, ఆగ్నేయాసియా దేశాలపై దృష్టి సారించి ఈ నష్టాన్ని అధిగమించారు. నవంబర్‌లో యూరోపియన్ యూనియన్‌కు ఎగుమతులు 14.8 శాతం పెరగగా, ఆస్ట్రేలియాకు 35.8 శాతం వృద్ధి నమోదైంది.అయితే, చైనా భారీ వాణిజ్య మిగులుపై పశ్చిమ దేశాల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఈ వాణిజ్య అసమతుల్యతను సరిదిద్దకపోతే అమెరికా బాటలోనే యూరప్ కూడా టారిఫ్‌లు విధించాల్సి వస్తుందని ఫ్రాన్స్ అధ్యక్షుడు ఇమ్మాన్యుయేల్ మేక్రాన్ తాజాగా చైనాను హెచ్చరించారు. మరోవైపు, చైనాలో ఆస్తి రంగ సంక్షోభం, బలహీనమైన దేశీయ డిమాండ్ కారణంగా ఆర్థిక వ్యవస్థ ఇబ్బందులు ఎదుర్కొంటోంది. ఈ నేపథ్యంలో పెరిగిన ఎగుమతులు దేశ ఆర్థిక వ్యవస్థకు కీలకంగా మారాయి.

## ఇండిగో సంక్షోభానికి ఆ సంస్థలోని అంతర్గత సమస్యలే కారణం

- మొదటి పేజి తరువాయి

పరిమితులు విధించిందని, ధరలను నిరంతరం పర్యవేక్షిస్తున్నామని సభకు హామీ ఇచ్చారు.అయితే, మంత్రి రామ్మోహన్ నాయుడు ఇచ్చిన సమాధానంతో విపక్ష ఎంపీలు అసంతృప్తి వ్యక్తం చేశారు. ప్రభుత్వ వైఫల్యం కూడా ఉందని ఆరోపిస్తూ సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ గందరగోళం మధ్య సభను మధ్యాహ్నం 2 గంటల వరకు వాయిదా వేశారు. ప్రస్తుతం సమావేశాలు కొనసాగుతున్నాయి.

# ఇండిగో ప్రయాణికులకు రూ.827 కోట్ల రిఫండ్

- మొదటి పేజి తరువాయి

డిసెంబర్ 15 లోగా చెల్లింపులు జరుపుతామని వెల్లడించింది. ఇండిగో విమాన సర్వీసుల్లో అంతరాయం వల్ల నవంబర్ 21 నుంచి డిసెంబూర్ 1 వరకు 9,55,591 టిక్కెట్లు రద్దయినట్లు పౌర విమానయాన శాఖ తెలిపింది. వీటి విలువలో రూ.827 కోట్లు రిఫండ్ చేసినట్లు పేర్కొంది. డిసెంబర్ 1 నుంచి 7 వరకు 5,86,705 టిక్కెట్లు రద్దు కాగా, రూ.570 కోట్లు ప్రయాణికులకు అందినట్లు ఒక ప్రకటనలో తెలిపింది.

విమానాల సర్వీసుల రద్దు వల్ల వివిధ విమానాశ్రయాల్లో దాదాపు 9,000 బ్యాకేజీలు నిలిచిపోయినట్లు మంత్రిత్వ శాఖ వెల్లడించింది. వాటిలో 4,500 బ్యాగులను ఇప్పటికే ప్రయాణికులకు అందజేసినట్లు తెలిపింది. వచ్చే 36 గంటల్లో మిగిలిన వాటిని డెలివరీ చేసేందుకు ఇండిగో ఏర్పాటు చేస్తోంది. సోమవారం మొత్తం 500 సర్వీసులు రద్దయ్యాయని వెల్లడించింది.ఇదిలా ఉండగా, సర్వీసుల పునరుద్ధరణను ఎప్పటికప్పుడు పర్యవేక్షించేందుకు తమ మాతృసంస్థ ఇంటర్ గ్లోబ్ ఏవియేషన్ ప్రత్యేకంగా ఒక క్రైసిస్ మేనేజ్‌మెంట్ గ్రూప్‌ను ఏర్పాటు చేసినట్లు ఇండిగో తెలిపింది. డిసెంబర్ 4న జరిగిన బోర్డు సమావేశంలో దీని ఏర్పాటుపై నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది.

# బాధితుల సమస్యలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం: జిల్లా ఎస్.పి శ్రీ రాహుల్ మీనా

**అమలాపురంరూరల్, పెన్ పవర్, డిసెంబర్ 08**: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీజిల్లాప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం (%ణూూ%) నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" (ూ+=ూ ) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి శ్రీ రాహుల్ మీనా, జిల్లా అడిషనల్ ఎస్.పి శ్రీ ఏ.వి.ఆర్.పి.బి ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.లి

అర్జీల స్వీకరణ: జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్.పి దృష్టికితీసుకువచ్చారు. ఎస్.పి శ్రీ రాహుల్ మీనా ప్రతిఅర్జీదారునితో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను సానుకూలంగా, క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో 36 ఫిర్యాదులు వచ్చాయి.ప్రధానంగా భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు మరియు సివిల్ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి.

స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు సిఫార్సు చేశారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, పెండింగ్ లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.

భరోసా: ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించేలా, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిష్కరిస్తామని ఎస్.పి గారు బాధితులకు భరోసా కల్పించారు.



ఈ కార్యక్రమంలో ఎస్.పి శ్రీ రాహుల్ మీనా , అడిషనల్ ఎస్.పి శ్రీ ఏ వి ఆర్ పి బి ప్రసాద్ తో పాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# క్రీడల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి

* శాప్ డైరెక్టర్ జగదీశ్వరి



**గోపాలపురం/పోలవరం, పెన్ పవర్, డిసెంబర్ 8.**
రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ డైరెక్టర్ కొవ్వాసు జగదీశ్వరి అన్నారు. అరకు గిరిజన క్రీడా పాఠశాలను ఆమె సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి అక్కడ వసతులు, ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, సమస్యలను నేరుగా అడిగి తెలుసుకున్నారు. అనంతం రికార్డులు తనిఖీ చేశారు. క్రీడా వస్తువులు పరిశీలించారు. ఈ సందర్భంగా జగదీశ్వరి మాట్లాడుతూ క్రీడాకారులు క్రీడల్లో రాణిస్తూ లక్ష్యాలను చేదించాలన్నారు. ఎంతో మంది క్రీడాకారులు వివిధ క్రీడల్లో రాణించి అత్యుత్తమ ఫలితాలు సాధించి నేడు ఎంతో ఉన్నతమైన స్థితిలో ఉన్నారన్నారు. అటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని వివిధ క్రీడల్లో అత్యుత్తమమైన ప్రతిభా పాటవాలను ప్రదర్శించాలన్నారు. రాష్ట్ర జాతీయ క్రీడల్లో మంచి ప్రతిభ కనబరిచిన వారికి క్రీడల కోటాలో మంచి ఉద్యోగాలు పొందవచ్చు అన్నారు. అంతేగాక క్రీడాకారులు శారీరకంగా మానసికంగా దృఢంగా ఉంటారన్నారు. నిత్యం వ్యాయామం చెయ్యడం వల్ల, క్రీడలు ఆడటం వల్ల ఎంతో ఆరోగ్యంగా సైతం ఉంటారని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. జగదీశ్వరి వెంట అరకు నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్, విజయనగరం జోన్ ఆర్టీసీ చైర్మన్ శివేరి దున్నుదొర తదితరులు ఉన్నారు.

# అంతర్జాతీయ క్రీడలకు న్యాయ నిర్ణేతగా పాయసం



**అమలాపురంరూరల్, పెన్ పవర్, డిసెంబర్08:** ఒడిస్సా మాస్టర్స్ 2025 బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ టూర్ సూపర్ 100 అంతర్జాతీయ టోర్నమెంట్ కు కోనసీమ కు చెందిన పాయసంశ్రీనివాసరావు కు అవకాశం దక్కింది.. బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నుంచి నియామక ఉత్తర్వులు అందాయని తెలిపారు..

ఒడిస్సా మాస్టర్స్ 2025 బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ టూర్ సూపర్ 100 అంతర్జాతీయ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహించడానికి బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ మరియు బ్యాడ్మింటన్ ఆసియా ఒడిస్సా బ్యాడ్మింటన్ అసోసియేషన్ కు అనుమతి ఇవ్వడం జరిగింది అని, ఈ టోర్నమెంటును ఒడిస్సా బ్యాట్మెంటన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతుంది అని , ఈ అంతర్జాతీయ టోర్నమెంట్ లో వివిధ దేశాలకు చెందిన క్రీడాకారులు పాల్గొంటారు అని తెలిపారు.

అమలాపురం కొంకాపల్లి చెందిన పాయసం శ్రీనివాసరావు బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా గ్రేడ్ వన్ నేషనల్ అంపైర్ ఈయన నల్లచెరువు హైస్కూల్ పిడి గా విధులు నిర్వహిస్తున్నారు. ఎంతో ప్రతిష్టాత్మకమైన ఒడిస్సా మాస్టర్స్ 2025 బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ టూర్ సూపర్ 100 అంతర్జాతీయ టోర్నమెంట్ కు న్యాయనిర్ణేతగా బాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నియమించిదని తెలిపారు.. పాయసం గతంలో పలు జాతీయ అంతర్జాతీయ టోర్నమెంట్ లకు న్యాయ నిర్నేతగా విధులు నిర్వహించారు..

ఒడిస్సా మాస్టర్స్ 2025 బ్యాడ్మింటన్ వరల్డ్ ఫెడరేషన్ టూర్ సూపర్ 100 టోర్నమెంట్ ఈనెల 9 వ తేదీ నుండి 14 తేదీ వరకు కటక్ లో జవహర్ లాల్ నెహ్రూ స్టేడియం లో జరుగునని తెలిపారు.

పాయసం శ్రీనివాసరావు ను అభినందించిన వారిలో ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ అంకమ్మ చౌదరి గారు ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అసోసియేషన్ సెక్రటరీ బాలు గారు కె. ఎస్.బి. ఎ. అధ్యక్షులు మెట్ల రమణ బాబు గారు సీనియర్ వైస్ ప్రెసిడెంట్ అల్లాడ శరత్ గారు. బీవీసి విద్యా సంస్థల అధినేత శ్రీ బోనం కనకయ్య గారు రాష్ట్ర టిడిపి నాయకులు గంధం పళ్లంరాజు గారు జనసేన నాయకులు మాజీ మున్సిపల్ చైర్మన్ యాళ్ళ సతీష్ గారు జనసేన నాయకులు కల్వకొలను తాతాజీ గారు నల్లచెరువు గ్రామ పెద్దలు మరియు నల్లచెరువు ప్రధానోపాధ్యాయినీ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు అభినందించారు.

# జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమం

* ఎస్పీ అద్నాన్ నయీం అస్మి ఐపీఎస్ ఆదేశాలు : ప్రజా పిర్యాదులకు నిర్ణీత గడువులో శాశ్వత పరిష్కారం



**పెన్ పవర్ – భీమవరం ఎ నవంబర్ 08:**పశ్చిమ గోదావరి జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం (డిసెంబర్ 08) "ప్రజా సమస్యల పరిష్కార వేదిక – మీకోసం" కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ శ్రీ అద్నాన్ నయీం అస్మి, ఐపీఎస్ గారు నిర్వహించారు. ప్రజల నుండి నేరుగా వచ్చిన వివిధ ఫిర్యాదులను స్వయంగా ఎస్పీ స్వీకరించి, ప్రతి సమస్యను శ్రద్ధగా విని వెంటనే స్పందించారు. ప్రజా పిర్యాదుల పరిష్కారంలో ఎటువంటి నిర్లక్ష్యం ప్రదర్శించకుండా, నిర్ణీత గడువులోగా చట్ట పరిధిలో శాశ్వత పరిష్కారం చూపాలంటూ జిల్లా పోలీసు అధికారులకు ఆయన కఠిన ఆదేశాలు జారీ చేశారు. అర్జీదారుల సమస్యలపై పూర్తి స్థాయి విచారణ జరిపి, ఇలాంటి సమస్యలు తిరిగి పునరావృతం కాకుండా పూర్తిస్థాయిలో పరిష్కరించాల్సిన బాధ్యత పోలీసులదేనని ఎస్పీ స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, భర్త – అత్తారింటి వేధింపులు, భూ–ఆస్తి తగాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ఆన్లైన్ మోసాలు, ప్రేమ పేరుతో మోసం తదితర విభిన్న సమస్యలపై మొత్తం 19 అర్జీలు ప్రజలు సమర్పించారు.

ప్రతి ఫిర్యాదుపై సంబంధిత అధికారులను ఎస్పీ ఫోన్ ద్వారా సంప్రదించి, సమస్యలను చట్టరీతిలో విచారించి, నిర్ణీత సమయంలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. ప్రజలు పోలీస్ శాఖను నమ్మదగిన భరోసాగా భావించేలా పనిచేయాలని ఆయన సూచించారు.

కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ (అడ్మిన్) శ్రీ వి. భీమారావు, జిల్లా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీ కె.వి.వి.ఎన్. సత్యనారాయణ, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ శ్రీ దేశంశెట్టి వెంకటేశ్వరరావు మరియు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సత్యప్రభను కలిసిన కొత్త సూపరింటెండెంట్ సౌమ్య

* సౌమ్యను ఎమ్మెల్యేకు పరిచయం చేసిన టిడిపి నాయకుడు వెలుగుల నాని
* సిహెచ్‌సీ పనితీరుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎమ్మెల్యే సూచన



**ప్రత్తిపాడు, పెన్ పవర్, డిసెంబర్ 08 :**ప్రత్తిపాడు కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌కు తాజాగా నియమితులైన సూపరింటెండెంట్ సౌమ్యను టిడిపి నాయకుడు, ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యుడు వెలుగుల నాని ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభకు సోమవారం మర్యాదపూర్వకంగా పరిచయం చేశారు. ఈ సందర్భంగా వెలుగుల నాని ఆసుపత్రిలో కొనసాగుతున్న సేవలు, పరిష్కారం అవసరమైన అంశాలపై ఎమ్మెల్యేకు సంక్షిప్తంగా వివరించినట్లు తెలిసింది. ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ "ప్రత్తిపాడులో వైద్య సేవలు మరింత మెరుగుపడేలా సూపరింటెండెంట్ ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. రోగులకు సకాలంలో చికిత్స అందించడంలో ఎలాంటి లోపాలు తలెత్తకుండా పర్యవేక్షణ పెంచాలి. అవసరమైన వ్యవస్థలు, వనరులు వినియోగంలో పారదర్శకత పాటించి ఆసుపత్రిని ఆదర్శ కేంద్రంగా తీర్చిదిద్దాలి" అని సూచించారు. ఎమ్మెల్యే సూచనలు విన్న సౌమ్య, ఆసుపత్రి సేవల బలోపేతం కోసం కృషి చేస్తామని, రోగులకు మెరుగైన వైద్యాన్ని అందించడం ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని హామీ ఇచ్చినట్లు సమాచారం.

# నియోజకవర్గ అభివృద్ధికి ఎమ్మెల్యే సత్య ప్రభ రాజా మాస్టర్ ప్లాన్ రెడీ...!



* సిఎస్ఆర్ నిధులతో భారీ పనులకు శ్రీకారం చుట్టాలన్న ఎమ్మెల్యే
* గ్రామాలపై ఫుల్ ఫోకస్.. నూరు శాతం అభివృద్ధే లక్ష్యం...!

**ప్రత్తిపాడు, పెన్ పవర్, డిసెంబర్ 08 :**మండలంలోని పెదకంకర్లపూడిలోని టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే వరుపుల ప్రభ రాజా ఆధ్వర్యంలో నియోజకవర్గ విజనరీ యాక్షన్ ప్లాన్ కమిటీ అధికార బృందంతో సమీక్ష సమావేశం జరిగింది. నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి ఉపయుక్తమైన వివిధ ప్రణాళికలు, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా ప్రజలు పంపిన ఫిర్యాదుల పరిష్కారం, గ్రామాల వారీగా అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వరుపుల సత్యప్రభ మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి గ్రామాన్ని దత్తత పద్ధతిలో అభివృద్ధి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు. గ్రామాల్లో మౌలిక వసతులు, రహదారులు, త్రాగునీటి సదుపాయాలు, స్మశానాల అభివృద్ధిని ప్రాధాన్యంగా తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. సిఎస్ఆర్ నిధులను సమర్థవంతంగా వినియోగించి ప్రజలకు ప్రత్యక్ష ప్రయోజనం చేకూరేలా ప్రాజెక్టులు రూపొందించాలని కోరారు. అలాగే వ్యవసా యాభివృద్ధి, నీటిపారుదల సమస్యలు, హౌసింగ్ కేటాయింపులు, ఇళ్ల స్థలాల పంపిణీ వంటి ప్రజా సమస్యలపై పూర్తి వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలకు మరింత మెరుగైన పాలన అందించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఎమ్మెల్యే సూచించారు. ఈ సమావేశంలో సి.వి.ఏ.పీ టీమ్ చైర్‌పర్సన్ ఎమ్మెల్యే సత్యప్రభ, కన్వీనర్ ఎంపీడీఓ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# మండల ఎస్.టి.యు. కమిటి ఎన్నిక

**అంబాజీపేట, పెన్ పవర్, డిసెంబరు 08:**ఎస్. టి.యు. మండల కార్యవర్గ సమావేశం సోమవారం జరిగింది. ఈ సమావేశంలో కార్యవర్గ ఎన్నిక నిర్వహించారు. ఈ ఎన్నికలో మండల అధ్యక్షులు గా కుంపట్ల వెంకట సుబ్బారావు, ప్రధాన కార్యదర్శిగా ఎమ్.డి. షరీఫ్, ఆర్థిక కార్యదర్శి గా బల్ల శివలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కార్యవర్గానికి ఎస్.టి.యు. రాష్ట్ర కన్వీనర్ బోనం గంగాధర్, బాలనాగు గుప్తా, బల్ల శ్రీనివాస్, మట్టా ధనలక్ష్మి తదితరులు అభినందనలు తెలిపారు.



# చెరుకువాడ రంగనాథరాజుతో ముదునూరి మురళీకృష్ణం రాజు భేటి



**ప్రత్తిపాడు, పెన్ పవర్, డిసెంబర్ 08 :**ఆచంట మండలం తూర్పుపాలెంలోని వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో ఆచంట నియోజకవర్గ ఇంచార్జ్ ఢ మాజీ మంత్రి చెరుకువాడ శ్రీ రంగనాథరాజుని నరసాపురం పార్లమెంటరీ పరిశీలకులు ముదునూరి మురళీకృష్ణం రాజు సోమవారం కలిశారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న మెడికల్ ప్రైవేటీకరణ వ్యతిరేకంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని ఆచంట నియోజకవర్గంలో నిర్వహించేందుకు విస్తృత వ్యూహరచనపై సమావేశం జరిగింది. ఈ నెల 10న సేకరించిన సంతకాల పత్రాలు జిల్లా వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయానికి పంపించేందుకు అవసరమైన ఏర్పాట్లను ఈ సందర్భంలో ఇద్దరూ సమీక్షించారు. గ్రామ స్థాయి కమిటీల నుంచి మండల నాయకత్వం వరకు ప్రతి కేడర్ చురుకుగా పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆచంట నియోజకవర్గ కీలక నాయకులు, మండల బాధ్యులు హాజరై కార్యాచరణపై చర్చించారు. కోటి సంతకాల ప్రోగ్రాంను ప్రజా ఉద్యమంగా మార్చాలని నాయకులు సంకల్పం వ్యక్తం చేశారు.

# బాధితుల సమస్యలకు సత్వర న్యాయం అందించడమే లక్ష్యం



* జిల్లా ఎస్.పి రాహుల్ మీనా

**అమలాపురంరూరల్, పెన్ పవర్, డిసెంబర్ 08**: డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీజిల్లాప్రజల సమస్యలను పరిష్కరించే దిశగా, సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయం నందు "ప్రజా సమస్యల పరిష్కార వేదిక" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్.పి రాహుల్ మీనా, జిల్లా అడిషనల్ ఎస్.పి ఏ.వి.ఆర్.పి.బి ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు.

జిల్లా నలుమూలల నుండి వచ్చిన బాధితులు తమ సమస్యలను ఎస్.పి దృష్టికితీసుకువచ్చారు. ఎస్.పి రాహుల్ మీనాప్రతిఅర్జీదారునితో ముఖాముఖిగా మాట్లాడి, వారి సమస్యలను సానుకూలంగా, క్షుణ్ణంగా అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో 36 ఫిర్యాదులు వచ్చాయి.ప్రధానంగా భూ తగాదాలు, కుటుంబ కలహాలు, ఆస్తి వివాదాలు మరియు సివిల్ తగాదాలకు సంబంధించిన ఫిర్యాదులు ఎక్కువగా వచ్చాయి.

స్వీకరించిన ఫిర్యాదులను తక్షణమే సంబంధిత పోలీస్ స్టేషన్లకు సిఫార్సు చేశారు. బాధితుల ఫిర్యాదులపై వెంటనే స్పందించి, క్షేత్రస్థాయిలో నిష్పక్షపాతంగా విచారణ జరపాలని అధికారులను ఆదేశించారు. చట్టపరిధిలో బాధితులకు త్వరితగతిన న్యాయం జరిగేలా చూడాలని, పెండింగ్ లో ఉన్న అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని సూచించారు.

ప్రజలకు పోలీసు వ్యవస్థపై నమ్మకం కలిగించేలా, ప్రతి ఫిర్యాదును పారదర్శకంగా పరిష్కరిస్తామని ఎస్.పి గారు బాధితులకు భరోసా కల్పించారు.

ఈ కార్యక్రమంలో ఎస్.పి రాహుల్ మీనా , అడిషనల్ ఎస్.పి ఏ వి ఆర్ పి బి ప్రసాద్ తో పాటు పోలీస్ కార్యాలయ సిబ్బంది మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.

# సమస్యల పరిష్కారానికి పుట్టిందే జనసేన -సువర్ణ రాజు

**గోపాలపురం, పెన్ పవర్, డిసెంబర్ 8.**
ప్రజా సమస్యల పరిష్కారానికి ఆవిర్భవించిన పార్టీయే జనసేన అని ఆ పార్టీ గోపాలపురం నియోజకవర్గ ఇన్చార్జ్ దొడ్డిగర్ల సువర్ణ రాజు అన్నారు. నల్లజర్ల మండలం చీపురు గూడెం గ్రామంలో ఒక క్రైస్తవ ప్రార్థన ఆలయం దగ్గర రహదారి మధ్యలో విద్యుత్ స్తంభం ఉంది. దానివల్ల రహదారిపై ప్రయాణం చేయడానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు సమస్యను జనసేన నాయకుల దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన జనసేన నాయకులు ఇన్చార్జి సువర్ణరాజు తో కలిసి సంఘటన స్థలానికి వెళ్లి పరిశీలించారు. స్థానిక శాసనసభ్యులు మద్ది పార్టీ వెంకటరాజు తో సమస్యను చర్చించి విద్యుత్ అధికారుల దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన విద్యుత్ అధికారులు రోడ్డు మధ్యలో ఉన్న విద్యుత్ స్తంభాన్ని తొలగించడంతో సమస్యకు పరిష్కారం లభించినట్లు అయింది. దీనితో పరిసర ప్రాంతాల ప్రజలు స్థానిక శాసనసభ్యులు, జనసేన నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. సందర్భంగా సువర్ణ రాజు మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా ఎన్నో సమస్యలు తమ పార్టీ నాయకుల దృష్టికి వస్తున్నాయన్నారు. వాటిని స్థానిక శాసనసభ్యుల సహకారంతో అధికారులు దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తున్నామన్నారు. ప్రజలు తమ సమస్యల్ని నాయకుల దృష్టికి తీసుకొస్తే పరిష్కారం లభిస్తుందని సూచించారు. ఆయన వెంట జనసేన నాయకులు గుండా బత్తుల వరుణ్ కుమార్, జనసేన నల్లజర్ల మండల కార్యదర్శి కొత్తపల్లి హరిబాబు, టిడిపి నాయకులు సుబ్బారావు, కూటమి నాయకులు ఉన్నారు.

# శివారు ప్రాంతాల్లో కనిపించని హడావిడి

**హైదరాబాద్, డిసెంబర్ 8, పెన్ పవర్:**
రాష్ట్రంలోని 31 జిల్లాల్లో ఎన్నికల కోలాహలం నెలకొనగా మేడ్చల్ జిల్లాలో మాత్రం రాజకీయ నిశ్శబ్దం ఏర్పడింది. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికల నోటిఫికేషన్ వెలువడడంతో ఆశావహులు ఉత్సాహంగా బరిలో నిలిచి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటుండగా, మేడ్చల్ జిల్లా నాయకులు నిరుత్సాహంతో ఉన్నారు. మేడ్చల్ హైదరాబాదు జిల్లాల్లో పంచాయతీలు లేనందున ఎన్నికల సందడి లేదు. ఎన్నికల నియమావళి కూడా అమలులో లేదు. జిల్లాలో గతంలో 61 గ్రామపంచాయతీలు, ఐదు మండలాలు ఉండేవి.వీటన్నింటినీ సమీప మున్సిపాలిటీలలో విలీనం చేశారు. కొత్తగా మూడు మున్సిపాలిటీలు ఏర్పాటు చేశారు. తాజాగా ఔటర్ రింగ్ రోడ్డు లోపల, ఆనుకుని ఉన్న మున్సిపాలిటీలు, నగరపాలక సంస్థలను గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ లో విలీనం చేశారు. దీంతో జిల్లాలోని నిజాంపేట్, బోడుప్పల్, పీర్జాదిగూడ, జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లు, మేడ్చల్, గుండ్ల పోచంపల్లి, దుండిగల్, కొంపల్లి, తూముకుంట, దమ్మాయిగూడ, నాగారం, ఘటకేసర్, పోచారం మున్సిపాలిటీలు జిహెచ్ఎంసి లో విలీనమయ్యాయి. కొత్తగా ఏర్పడిన ఎల్లంపేట, అలియాబాద్, మూడు చింతలపల్లి మున్సిపాలిటీలు మాత్రమే మిగిలాయి. రాజకీయ నాయకులుగా ఎదగడానికి వార్డు మెంబర్, సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పిటిసి, పట్టణాలలో కౌన్సిలర్ పదవులు తొలిమెట్టుగా భావిస్తారు.




స్థానిక సంస్థల వల్ల అనేకమందికి పదవులు లభిస్తాయి. జి హెచ్ ఎం సి లో మున్సిపాలిటీలు విలీనం వల్ల ఆశావహుల అవకాశాల మీద దెబ్బ పడింది. గతంలో ఒక మునిసిపాలిటీలో 30 వార్డులు ఉండటం వల్ల 30 మందికి పదవులు లభించేవి.అదనంగా కో ఆప్షన్ పదవులు కూడా వచ్చేవి. కానీ గ్రేటర్ హైదరాబాదులో విలీనంతో కేవలం ఇద్దరు ముగ్గురికి మాత్రమే పదవులు వచ్చే అవకాశం ఉంటుంది. కిందిస్థాయి వారికి పదవులు వచ్చే అవకాశం ఉండదు. డబ్బున్న వారికి మాత్రమే పోటీ చేయడానికి అవకాశం దక్కుతుంది. ప్రస్తుత తాజా పరిస్థితుల్లో రాజకీయ నాయకులు తీవ్ర అసహనం వ్యక్తం చేస్తున్నారు. రాష్ట్రంలో పంచాయతీ ఎన్నికలు, జిహెచ్ఎంసిలో మున్సిపాలిటీలు విలీనం ఒకేసారి జరగడంతో రాజకీయ నాయకులు రాష్ట్ర ప్రభుత్వ తీరుపై అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. జిహెచ్ఎంసిలో, మున్సిపాలిటీలలో తమ గ్రామాలను విలీనం చేయకుంటే ప్రస్తుతం తమ గ్రామాలలో కూడా ఎన్నికల సందడి ఉండేదని ఆయా గ్రామాల ప్రజలు అభిప్రాయపడుతున్నారు. పంచాయతీలు, పరిషత్తులు, మున్సిపాలిటీలు రద్దుచేసి తమ అవకాశాలను ప్రభుత్వం దెబ్బతీసిందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మారుమూల ప్రాంతాలను జిహెచ్ఎంసిలో విలీనంతో ఒరిగేదేమీ లేదని అంటున్నారు.

# పెన్షన్ కోసం లంచాలు...

**అదిలాబాద్, డిసెంబర్ 8, పెన్ పవర్:**
ఆసరా కోసం దివ్యాంగుల సంఘం నాయకులను సంప్రదిస్తే సాయం చేయాల్సిన నేతలే చేతివా టం ప్రదర్శిస్తూ అందినంత దోపిడీ చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తున్నాయిదివ్యాంగుల హక్కుల కోసం సంఘాన్ని ఏర్పాటు కొందరు లీడర్లు సంఘం పేరుతో అక్రమ వసూళ్లకు పాల్పడుతూ అమాయక దివ్యాంగులను బురి డీ కొట్టించి ప్రభుత్వ సంక్షేమ పథకాల పేరుతో మోసం చేస్తున్నారని పలువురు ఆరోపిస్తు న్నారు. నిర్మల్ జిల్లాలోని నిర్మల్, బైంసా , ఖానాపూర్ మున్సిపాలిటీలతోపాటు 18 మం డలాల్లో సుమారు 18,856 మంది దివ్యాంగులు ఉండగా అందులో 10,548 దివ్యాం గులు ప్రభుత్వం పెన్షన్ వస్తుంది. దివ్యాంగు ల సంక్షేమం వారి హక్కుల సాధనకు జిల్లాలో దివ్యాంగుల సంక్షేమ సంఘాలను కొందరు నేతలు ఏర్పాటు చేసుకుని రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. జిల్లాలో మొత్తం 11 సంఘాలు ఉండగా ఏడు సంఘాలు ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు దివ్యాంగుల సంక్షే మం కోసం పాటుపడుతున్నామంటూ గొప్ప లు చెప్పుకొని సంక్షేమం పేరుతో అక్రమవస్తులకు పాల్పడుతున్నట్లు ఫిర్యాదులు వస్తు న్నాయి.ప్రతినెల సమావేశాలు నిర్వహించుకుంటూ ప్రెస్ నోట్లను రిలీజ్ చేస్తూ తమ సం ఘం దివ్యాంగుల కోసం కృషి చేస్తుందని ఆర్భాటాలు బాటలు చెప్పిన నాయకులు అమాయక దివ్యాంగుల అవసరాలను ఆసరా గా చేసుకుని ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి పథకాలను తాము చెప్పిన వారికే పథకాలు వర్తి స్తాయని నమ్మబలికి వారి వద్ద నుంచి అక్రమ వసూళ్లకు పాల్పడుతున్నారు. ఈనెల 3న జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో కార్యాలయంలో మంజులాపూర్‌కు చెందిన పోశవ్వ దివ్యాంగుల సంఘంలో పనిచేస్తున్న శివ అనే వ్యక్తిని పింఛన్ కోసం 7000 వసూ లు చేయగా పెన్షన్ రాకపోవడంతో కాలర్ పట్టి నిలదీసిం ది. లోకేశ్వరం మండలం ధర్మవరం చెందిన ఓ కుటుంబం ట్రై సైకిల్ కోసం పది వేలు లంచం అడిగినట్టు ఆరోపించింది. సారంగాపూర్ మండలంలోని పారమూరుకు చెందిన దంపతులకు పెన్షన్ కోసం ఓ వ్యక్తికి రూ.5000 ఇవ్వగా రెండేళ్ల నుంచి పెన్షన్ మంజూరు కాలేదు.నిర్మల్ జిల్లాలో దివ్యాంగుల సంక్షేమానికి ఏర్పడ్డ సంఘాలు కొందరు నేతలు సంఘం పేరుతో అమాయక దివ్యాంగులను సంక్షేమ పథకాల పేరుతో అక్రమ వాసులకు పాల్పడుతున్నారు. ప్రభుత్వం దివ్యాంగులకు ప్రతినెల 3,016 పెన్షన్ ఇవ్వడం దివ్యాంగులకు ప్రభుత్వ పథకాలైన రేషన్ కార్డులు ఇండ్ల స్థలా లు ఇండ్లు డబుల్ బెడ్ రూములు స్వయం ఉపాధి పథకాలు వినికిడి యంత్రాలు రైస్ సైకి ల్లు చదువుకునే వారికి నగదు ప్రోత్సాహం దివ్యాంగులైన పెళ్లి చేసుకునే వారికి రెండు లక్ష ల ఆర్థిక సాయం. బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ తదిత ర పథకాలను అమలు చేస్తుంది.దివ్యాంగుల చట్టం ప్రకారం



ప్రతి పథకంలో దివ్యాంగులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పిస్తోంది. దివ్యాంగుల సదర సర్టిఫికెట్ కో సం దివ్యాంగులైన వారు ఆధార్ కార్డుతో మీ సేవ కేంద్రంలో స్లాట్ బుకింగ్ చేసుకొని ఆసుపత్రిలో నిర్వహించే క్యాంపుకు హాజరైతే వైద్యుల పరీక్ష అనంతరం అంగవైకల్యం సర్టిఫికెట్ జారీ అవుతుంది. ఇది ఎవరు పోయిన సాధారణంగా జరిగే కార్యక్రమం. కొందరు సంఘ నాయకులు తాము చెప్తేనే స్లాట్ బుకింగ్ అయితదని డాక్ట ర్ సర్టిఫికెట్ ఇస్తారని పెన్షన్ కూడా ఆన్లైన్లో తాము చెప్పిన పేర్లే ఎంట్రీ అవుతాయని నమ్మబలికి పది వేల నుంచి 15 వేల వరకు వసూలు చేస్తున్నారు. రేషన్ కార్డులు ఇందిరమ్మ స్థలాలు ఉచిత డబ్బులు బెడ్ రూమ్ ప్రభుత్వ దివ్యాంగుల లోన్లు వెనికిడి పరికరా లు రైస్ సైకిల్లు ప్రభుత్వం దివ్యాంగులకు ఏ పథకం అమలు చేయాలని తమ సంఘం సిఫార్సు చేసిన వ్యక్తులకే మంజూరవుతాయని అమాయక దివ్యాంగులను నమ్మించి వారి వద్ద ఆ పనిని బట్టి ఐదు వేల నుంచి 20 వేల వరకు వసూలు చేస్తున్నారు. దివ్యాంగులు కార్యాలను చుట్టూ తిరిగి పరిస్థితి లేకపోవడం తో సంఘాల నేతలకు పనులను అప్పగిస్తున్నారు.కొందరు లీడర్లు అయితే సదరన్ క్యాంపుల్లో వైద్యులు అక్కడ సిబ్బందిపై ఒత్తిడి తెచ్చి తప్పుడు దృవీకరణ పత్రాలు జారీ చేయించి వారి వద్ద నుంచి రూ.30 వేల నుంచి 40,000 వరకు వసూలు చేస్తున్నారని విమర్శలు వినవస్తున్నాయి. అయితే దివ్యాంగులు ప్రభుత్వ నిబంధనల అర్హతలు ఉన్నవా రికి ఎవరి ప్రమేయం లేకుండా ప్రభుత్వ పథకాలు అందుతుండగా వాటిని తామే మం జూరు చేయించామని చెబుతూ మిగతా వారి ని బుట్టలు వేసుకుంటున్నారు.ఒక సంఘం వారితో పని జరగకపోతే మరో సంఘాన్ని ఆశ్రయిస్తున్నారు అక్కడ కూడా ఇదే పరిస్థితి తలుచుతోంది. ఓ మహిళ ప్రభుత్వ పెన్షన్ కో సం దివ్యాంగుల సర్టిఫికెట్ తీసుకున్నందుకు మూడు సంఘాల ముఖ్య నాయకులకు సుమారు రూ.18000 డబ్బులు ఇచ్చిన ఇంతవరకు పని జరగలేదని సమావేశంలోనే ఆవేద న వ్యక్తం చేసింది.ఇదంతా నిర్మల్ జిల్లాలో బహిరంగ గా జరుగుతున్న తతంగం అయినప్పటికీ దివ్యాంగుల వైద్యుల సంక్షేమ శాఖ పట్టించుకోకపోగా, సంఘ నేతలను సమావేశాల్లో కుర్చీలో కూర్చోబెట్టడంపై విమర్శలు వస్తున్నాయి. ప్రతినెలా సమావేశాలు అంటూ సభ్యత్వం పేరుతో కొన్ని సంఘాలు రూ.100 వసూలు చేసి ఆ పైసలను సొంతగా వాడుకుంటున్నారనే ఆరోపణలు కూడా ఉన్నాయి.నిర్మల్ జిల్లాలో కొన్ని దివ్యాంగుల సంక్షేమ సంఘాల నేతలు అక్రమ వాసులపై ఫిర్యాదులు వస్తున్న నేపథ్యంలో జిల్లా అధికారులు దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టాల్సిన అవసరం ఉంది. దివ్యాంగుల సంక్షేమానికి నిర్మల్ జిల్లా లో జిల్లా వయోవృద్ధుల దివ్యాంగుల సంక్షేమ శాఖ పనిచేస్తుంది.ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే దివ్యాంగులకు ప్రభుత్వ పథకాల అమ ల్లో చైతన్యం కల్పించాలి. సదరం స్లాట్ బుకింగ్ వైద్య పరీక్షల విభాగంలో పారదర్శకత పాటించాలి. సంఘ నేతలు సిఫార్సు చేస్తే వాస్తవాలను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి వారికి ఆ పథకం వర్తించే విధంగా చూడాలి.అక్రమల వసూళ్లకు పాల్పడుతున్న నేతలపై ఫిర్యాదు వచ్చిన వెంటనే విచారణ జరిపి ఆధారాలు లభిస్తే పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటే మిగతా వారికి భయం ఉంటుంది. సంఘాల నేతల సిఫారసు ఆధారంగా ఇప్పటికే నిర్మల్ జిల్లాలో 10,548 పెన్షన్లలో 2000పైగా సదరం సర్టిఫికెట్లు అర్హత లేకున్నా జారీ చేసినట్టు సంఘ నేతలే పేర్కొంటున్నారు. వీటిపై విచారణ జరిపి తొలగించాలి.

# వెన్యూకు ట్రంప్ పేరు

**హైదరాబాద్, డిసెంబర్ 8, పెన్ పవర్:**
తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్' సందర్భంగా హైదరాబాద్‌లోని కీలక రోడ్లకు ప్రముఖుల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా ఫ్యూచర్ సిటీ ప్రధాన రహదారికి రతన్ టాటా పేరు, యూఎస్ కాన్సులేట్ రోడ్డుకు 'ప్రెసిడెంట్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేయనున్నారు. అలాగే.. గూగుల్, మైక్రోసాఫ్ట్ వంటి టెక్ దిగ్గజాల పేర్లతోనూ జంక్షన్లకు పేర్లు పెడతారు. ఈ సందర్భంగా చార్మినార్, కాచిగూడ రైల్వే స్టేషన్‌పై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ప్రదర్శించనున్నారు.తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ నేపథ్యంలో మరో సంచలన నిర్ణయం తీసుకున్నారు. అంతర్జాతీయ ప్రముఖులు, పెట్టుబడిదారులను ఆకర్షించే విధంగా.. హైదరాబాద్‌లోని కీలకమైన రహదారులకు ప్రఖ్యాత వ్యక్తులు, సంస్థల పేర్లు పెట్టాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. దీని ద్వారా తెలంగాణను ప్రపంచ పటంలో నిలబెట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. హైదరాబాద్‌ను ప్రపంచంతో అనుసంధానించే క్రమంలో... వివిధ రంగాల్లో విశేష కృషి చేసిన ప్రముఖుల పేర్లను రోడ్లకు పెట్టడం ద్వారా వారి కృషిని గౌరవించడంతో పాటు.. నగరానికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని ప్రభుత్వం భావిస్తోంది. ఫ్యూచర్ సిటీ లోని ప్రధాన రహదారికి ప్రముఖ పారిశ్రామికవేత్త, దార్శనికుడు రతన్ టాటా పేరు పెట్టాలని నిర్ణయించారు. ఇది దేశ ఆర్థికాభివృద్ధికి ఆయన చేసిన సేవలకు నివాళిగా నిలుస్తుంది.అమెరికా దేశానికి చెందిన ప్రముఖులను గౌరవించే విధంగా.. యూఎస్ కాన్సులేట్ వెళ్లే రహదారికి 'ప్రెసిడెంట్ ట్రంప్ ఎవెన్యూ'గా నామకరణం చేయనున్నారు. నగరంలో సాంకేతిక రంగానికి ఉన్న ప్రాధాన్యతను చాటి చెప్పేలా మరికొన్ని కీలక ప్రాంతాలకు ప్రముఖ టెక్నాలజీ సంస్థల పేర్లు పెట్టాలని నిర్ణయించారు. ఇందులో గూగుల్ స్ట్రీట్, మైక్రోసాఫ్ట్ , విప్రో జంక్షన్ల పేర్లు ప్రముఖంగా ఉన్నాయి. ఈ పేర్లకు సంబంధించి అనుమతి కోసం రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర విదేశాంగ శాఖకు , అమెరికా రాయబార కార్యాలయానికి త్వరలో లేఖ రాయనుంది.గ్లోబల్ సమ్మిట్‌కు ప్రపంచం నలుమూలల నుంచి రానున్న అతిథులను ఆకట్టుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తోంది. ప్రతి అంశంలోనూ తెలంగాణ సాంస్కృతిక వైభవం కనిపించేలా ప్రణాళికలు రచించారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చారిత్రక చిహ్నాలైన చార్మినార్ , కాచిగూడ రైల్వే స్టేషన్ భవనంపై ప్రత్యేక లైటింగ్ ప్రొజెక్షన్ ఏర్పాటు చేసి.. రాష్ట్ర గొప్ప సంస్కృతిని అతిథులకు చూపించనున్నారు.సచివాలయం వద్ద అద్భుతమైన త్రీడీ ప్రొజెక్షన్ మ్యాపింగ్ ద్వారా రాష్ట్రం సాధించిన అభివృద్ధి తీరు, భవిష్యత్ లక్ష్యాలను ఆకర్షణీయంగా ప్రదర్శించనున్నారు. 'రైజింగ్ తెలంగాణ – 2047' లక్ష్యాలు అందరికీ అర్థమయ్యే రీతిలో ఈ డిస్‌ప్లేలు ఉండనున్నాయి

# తెలుగోడికి అమెరికాలో అపూర్వమైన గౌరవం

**హైదరాబాద్, డిసెంబర్,8: పెన్ పవర్:** మిచిగన్ రిపబ్లికన్ పార్టీ కో–చైర్‌గా తెలుగు వాడు అందునా తెలంగాణ ప్రాంతానికి చెందిన సన్నీరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు. సన్నీరెడ్డి ఎన్నికను ప్రవాస భారతీయులు స్వాగతించారు. ఈ ఎన్నిక ద్వారా ఆయన అమెరికా అధ్యక్షుడు ట్రంప్ టీమ్ లో ఒకరిగా నిలిచారు.ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా షాద్ నగర్ కు చెందిన సన్నీరెడ్డి, నాయకత్వ పటిమ, నిజాయితీ, ప్రజాసేవను గుర్తించిన రిపబ్లికన్ పార్టీ కో చైర్ గా ఎన్నుకొంది. అమెరికాలోని 50 రాష్ట్రాల నుంచి ఒక్కొక్కరిని కోచైర్ గా ఎన్నుకుంటారు. వీరంతా అధ్యక్షుడికి ఆయా రాష్ట్రం నుంచి తగిన సూచనలు, సలహాలు ఇస్తూ ఉంటారు. అగ్రరాజ్యంలో పార్టీ కో చైర్ గా నిలిచిన ఏకైక తెలుగు వ్యక్తిగా సన్నిరెడ్డి నిలిచారు.
మిచిగన్ రాష్ట్రానికి చెందిన ఎన్ఆర్ఐ సన్నీ రెడ్డి వెయిన్ స్టేట్ యూనివర్సిటీ బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ మెంబర్ గా కూడా ఎన్నికయ్యారు. ఈ మధ్యనేఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికల్లో తలలు పండిన అందరినీ వెనక్కి తోసి రిపబ్లికన్ పార్టీ తరపున మంచి మెజారిటీతో సన్నీ రెడ్డి భారీ మెజార్టీతో విజయం సాధించారు.1994లో ఆయన వెయిన్ స్టేట్ యూనివర్సిటీ నుంచి కెమికల్ ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ డిగ్రీ పొందిన ఆయన చివరకు అదే వర్శిటీలో బోర్డ్ ఆఫ్ గవర్నర్స్ మెంబర్ ఎన్నికైన మొదటి వ్యక్తిగా నిలిచారు.అనేక సంవత్సరాలుగా మిచిగన్ రాష్ట్రంలోని విద్య,ఆర్థిక, సామాజిక రంగాల అభివృద్ధికి తీసుకున్న నిర్ణయాలు తనను ఈ స్థాయికి తీసుకు వచ్చాయంటారు సన్నీరెడ్డి.. కాలేజ్ ట్యూషన్ కాస్ట్ తగ్గించి విద్యను అందరికీ అందుబాటులోకి తేవడం,విద్యను రాజకీయాలకు అతీతంగా ఉంచడం, ఆలుమినితో కెరీర్ గైడెన్స్ సేవలను విద్యార్థులకు అందించేలా చేయడం వంటి విషయాలను వివరించి మిచిగన్ ఓటర్లను ఆయన ఆకట్టుకున్నారు. సన్నీరెడ్డికి అమెరికా తెలుగు సంఘంతో మంచి సంబంధాలున్నాయి. ప్రస్తుతం బోర్డ్ ఆఫ్ ట్రస్టీగా ఆటాకి సేవలందిస్తున్నారు. 2017 లో హూస్టన్, 2021 లో కెంటకీ, 2024 లో ఫ్లోరిడా హరికేన్ల సమయంలో అమెరికన్ రెడ్ క్రాస్ సొసైటీతో పని చేయడమే కాకుండా కావాల్సిన ఫండ్స్ రైజ్ చేశారు. ఆయనకు ట్రంప్ బృందంలో చోటు లభించడం అమెరికాలోని తెలుగువారికే కాకుండా ఇండియన్ కమ్యూనిటీ సైతం గర్వించదగిన విషయమని పలువురు ఎన్నారైలు అభిప్రాయపడ్డారు.

# రోడ్డు ప్రమాదంలో సైకిలిస్టు మృతి

**అనకాపల్లి: పెన్ పవర్:** లంకెలపాలెం పెట్రోల్ బంకు కూడలి వద్ద రోడ్డు ప్రమాదం జరిగింది. ప్రమాదంలో ఒకరు మృతి చెందారు. బిస్లరీ బాటిల్స్ లోడుతో గాజువాక వైపు వెళుతున్న టాటా 407 వాహనం, గాజువాక వైపు అదే రోడ్డులో సైకిల్ పై డ్యూటీ కి వెళు తున్న వ్యక్తిని గట్టిగా ఢీకొనడంతో ఘటనా స్థలంలోనే అక్కడకక్కడే మృతి చెందాడు. టాటా 407 వాహనం డ్రైవర్ మద్యం మత్తులో అతివేగంగా రావడంతో ప్రమాదం చోటు చేసుకుంది. పరవాడ పోలీసులు ప్రమాదానికి సంబంధించిన పూర్తి వివరాలు సేకరించారు.

# ఖని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నిక

- అధ్యక్షుడిగా మాధవరావు,
- ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యామ్, కోశాధికారి రాజ్ కుమార్.
- జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కోసం కృషి చేస్తాను.
- ఖని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడు మాధవరావు.

**గోదావరిఖని పెన్ పవర్:** దశాబ్దల చరిత్ర గలిగిన గోదావరిఖని ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికయింది. స్థానిక ప్రెస్ క్లబ్ లో జరిగిన ఎన్నికల్లో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన జర్నలిస్టులు అంతా కూడా మూకుమ్మడిగా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా మాధవరావు, ప్రధాన కార్యదర్శిగా గడ్డం శ్యాం కుమార్, కోశాధికారిగా తాడబోయిన రాజ్ కుమార్, ఉపాధ్యక్షులుగా సుధాకర్ రావు, తగరపు శంకర్, జీవన్ బాబు, కేసు వాసు, సమ్మయ్య, సంయుక్త కార్యదర్శి గా బిక్షపతి, కుమారస్వామి, మామిడి అశోక్, సురభి శ్రీధర్, ఆర్గనైజ్ సెక్రెటరీ గోలి సమ్మిరెడ్డి, కార్యవర్గ సభ్యులుగా దయానంద్ గాంధీ, భాస్కర్ రాం శంకర్, సదానందం,పి.కిశోర్, శ్రీనివాస్, కోలా లక్ష్మణ్, కొండార్ రెడ్డి,జి. రవీందర్, శ్రీధర్,కె. మనోహర్ రెడ్డి, దినేష్,తిరుపతి,బొల్లం మధుబాబు, మూల శంకర్ , వరుణ్, రంగు శ్రీనివాస్,ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారిగా సీనియర్ జర్నలిస్టులు ఎల్లంకి లచ్చయ్య పాలకుర్తి విజయ్ కుమార్ మ్యాజిక్ రాజా వ్యవహరించారు. కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ మాజీ అధ్యక్షులు పూదరి కుమార్ గౌడ్, మాజీ ప్రధాన కార్యదర్శి పందిళ్ల శ్యాంసుందర్,సీనియర్ పాత్రికేయులు మాదాసు రామ్మూర్తి, వంశి, కోల లక్ష్మణ్, మారుతి, జక్కం సత్యనారాయణ, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

**జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం కృషి, జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం కృషి.**

పారిశ్రామిక ప్రాంతంలోని జర్నలిస్టుగా సంక్షేమం కోసం నిరంతరం కృషి చేస్తామని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇప్పించేందుకు కృషి చేస్తానని గోదావరిఖని ప్రెస్ క్లబ్ నూతన అధ్యక్షుడిగా నియామకమైన మాధవరావు తెలిపారు. కార్యవర్గం ఎన్నిక తర్వాత ఆయన మాట్లాడుతూ ప్రెస్ క్లబ్ ఔనత్యాన్ని మరింత పెంపొందించేందుకు పాటుపడతానని చెప్పారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతం విలేకరులకు ఇళ్ల స్థలాలు ఇప్పించడమే ప్రధాన లక్ష్యంగా ముందుకు సాగుతామని అన్నారు. ప్రధాన కార్యదర్శి ఎన్నికైన గడ్డం శ్యాం కుమార్ మాట్లాడుతూ జర్నలిస్టుల భద్రతకు ఎలాంటి ఆటంకం కలగకుండా ముందు ఉంటామన్నారు. పాత్రికేయుల సంక్షేమమే మా ప్రధాన ఏజెండా అని చెప్పారు. పారిశ్రామిక ప్రాంతంలోని జర్నలిస్టులు అందరూ కూడా సొంత ఇండ్ల స్థలాల ఇప్పించే విషయంలో పూర్తిస్థాయి నిబద్ధతతో పని చేస్తామని పేర్కొన్నారు.

# కాంగ్రెస్ అభ్యర్థిని ఇంటిపై బీఆర్ఎస్ నేతల దాడి..ఉద్రిక్తత

**ఖమ్మం: పెన్ పవర్:** మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఇలాఖా పాలేరులో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిని ఇంటి పై బీఆర్ఎస్ నేతలు దాడి చేసి హత్యాయత్నం చేసారు. నేలకొండపల్లి మండలం ముజ్జుగూడెం గ్రామ పంచాయతీ కాంగ్రెస్ అభ్యర్థిని బొడ్డు రేణుక ఇంటిపై బీ.ఆర్.ఎస్ వర్గీయుల దాడి కలకలం రేపింది. బీఆర్ఎస్ మండల ముఖ్య నేత స్వగ్రామం కావడంతో ఎన్నిక సవాల్ గా మారింది. దాడి నేపథ్యంలో గ్రామంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బాధితురాలు బీఆర్ఎస్ పార్టీ దౌర్జన్యం పై పోలీసులకు పిర్యాదు చేసింది. తమకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేసింది.

# చికెన్ ముక్క గొంతులో ఇరుక్కుని ఆటో డ్రైవర్ మృతి

**రాజన్న సిరిసిల్ల: పెన్ పవర్:** ఎల్లారెడ్డిపేట మండలం విషాదం చోటు చేసుకుంది. గొల్లపల్లి గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ పాటి సురేందర్ (42) ఆదివారం ఇంట్లో చికెన్‌తో అన్నం తింటుండగా.. చికెన్ ముక్క గొంతులో ఇరుక్కుపోయింది. ఊపిరాడక అతను అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనతో అతని కుటుంబం విషాదంలో మునిగింది. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.

# ఆర్టీసీ కార్గోలో పురుగుల మందులు రవాణా

**పల్నాడు: పెన్ పవర్:** నరసరావుపేట ఆర్టీసీ డిపోలో విజిలెన్స్ అధికారుల తనిఖీలు జరిగాయి. డిపో కార్గోలో అనధికారికంగా తరలిస్తున్న 60 బాక్స్ ల పురుగు మందులు పట్టివేసారు. మిర్యాలగూడ నుండి ఆర్టీసీ కార్గోలో నరసరావుపేటకి పురుగు మందులువచ్చాయి. నరసరావుపేట ఆర్టీసీ డిపో కార్గోలో ఉండగా వలపన్ని పట్టుకున్నారు. పురుగు మందులకు సంభందించి సరైన పత్రాలు ఉంటే వెనక్కి ఇచ్చేస్తామనిఅధికారులు అంటున్నారు. పురుగు మందులు అక్రమ రవాణాకు కొందరు కార్గో సిబ్బంది సహకరిస్తున్నట్లు ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో ఈ తనిఖీలు జరిగాయి.

# సంకష్టహర చతుర్థి పూజలందుకున్న మహాగణపతి

## అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**మంథని: పెన్ పవర్:** సంకష్టహర చతుర్థి పర్వదినాన్ని పురస్కరించుకుని శ్రీ మహాగణపతి దేవాలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. మంథని పట్టణంలోని తమ్మిచెరువు కట్ట వీధిలో గల శ్రీ మహాగణపతి దేవాలయం ఎంతో విశిష్టత సంతరించుకుంది. ప్రతి నెలలో పౌర్ణమి తర్వాత సంకటహర చతుర్థి వస్తుంది. సంకష్ట చతుర్థి నాడు వ్రతం ఆచరించడం వల్ల జాతకంలో కుజ దోష సమస్యలు తొలగిపోతాయి. అంతేకాకుండా చేసే పనులలో సంకటాలు తొలగి విజయాలు చేకూరుతాయని శాస్త్రవచనం. ఈరోజు సంకష్టి ఉపవాసాలు ఉండేవారు మహా గణపతికి ప్రత్యేక పూజలు అభిషేకాలు చేస్తూ ఉంటారు. అలాగే ప్రతినిత్యం ఎందరో భక్తులు ఆలయంలో గణపతిని దర్శించుకొని వెళుతుంటారు. ప్రతి మంగళవారం భక్తులు విఘ్నేశ్వరుని పూజిస్తుంటారు. ముఖ్యంగా సంకటహర చతుర్థి రోజున మంథని పట్టణ ప్రజలే కాకుండాచుట్టుపక్కల గ్రామాల నుండి సైతం అధిక సంఖ్యలో భక్తులు వచ్చి స్వామివారిని దర్శించుకుంటారు. సంకటహర చతుర్థి దీక్ష పట్టిన భక్తులు రాత్రి చంద్రోదయం అనంతరం మాత్రమే ఉపవాస దీక్షను విరమిస్తారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు పల్లి రాము ఆలయానికి వచ్చిన భక్తులకు సంకల్పాలు, అర్చనలు, అభిషేకాలు చేయించారు. ఆలయం లోని స్వామి వారిని అలంకరిస్తూ భక్తుల సౌకర్యార్థం అర్చకులు పల్లి సంజీవ్, పల్లి రాము సోదరులు అన్ని ఏర్పాట్లు చేశారు.

# కోయచలక లో మాజీ మంత్రి పువ్వాడ పర్యటన

**ఖమ్మం పెన్ పవర్:**
రఘునాథపాలెం మండలం కొటపాడు, కోయచలక గ్రామంలో మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పర్యగించారు. కోటపాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ ఎన్నికల ప్రచార కార్యక్రమంలో పాల్గొన్నారు. కోయచలక గ్రామంలో మాజీమంత్రి పువ్వాడ అజయ్ కుమార్ సమక్షంలో పలు కుటుంబాలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారిని పువ్వాడ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రఘునాథపాలెం మండల నాయకులు, కార్యకర్తలు పాల్గోన్నారు.

# వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను అడ్డగించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు

**ఖమ్మం: పెన్ పవర్:** గ్రామపంచాయతీ సర్పంచ్ అభ్యర్థుల విజయాన్ని కాంక్షిస్తూ తమ గ్రామం రాకుండా వెళ్ళిపోతున్న ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను దాచాపురం గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అడ్డగించారు. మధ్యాహ్నం నుండి తమ గ్రామం వస్తారని ఎదురు చూస్తున్న ఎమ్మెల్యే తమ గ్రామం రాకుండా వెళ్లిపోవడంతో గ్రామస్తులు ఆగ్రహించారు. ప్రచారానికి తమ గ్రామం రాకపోతే పురుగుల మందు తాగి చచ్చిపోతామని బెదిరించారు. ప్రచారానికి అన్ని ఏర్పాట్లు చేశామని మధ్యాహ్నం నుండి ఎమ్మెల్యే కోసం ఎదురుచూస్తున్నామని గ్రామస్తుల ఆవేదన . ఎమ్మెల్యేకు గ్రామ పంచాయతీ ఎన్నికలు తలనొప్పిగా మారాయి. వైరా మండలంలోని వివిధ గ్రామ పంచాయతీలలో కాంగ్రెస్ పార్టీ రెబల్స్ బెడద ఎదురయింది. సర్పంచ్ అభ్యర్థులుగా ఒకే పార్టీ నుండి ఇద్దరు ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు వేసారు.

ఎమ్మెల్యేఎంత చెప్పినా వినకపోవడంతో రేపు ప్రచారానికి వస్తానని చెప్పి ఎమ్మెల్యకే వెళ్లిపోయారు.

# వైరాలో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు స్వేట్టర్ల అందజేసిన వైరా పోలీసులు

## 40 మంది కార్మికులకు స్వేట్టర్లు పంపిణి

**ఖమ్మం: పెన్ పవర్:** చలి తీవ్రత అధికముగా ఉన్న నేపథ్యంలో వైరా మున్సిపాలిటీలో పారిశుధ్య కార్మికులుగా పనిచేస్తున్న 40 మందికి వైరా పోలీసుల ఆధ్వర్యంలో స్వేట్టర్లు అందజేశారు..ఈ సందర్బంగా వైరా పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావు మాట్లాడుతూ తెల్లవారుజామున 4 గంటలకు విధులకు హాజరై విధులను శుభ్రపరుస్తూ ప్రజలను పరిశుభ్ర విధులగా తీర్చిదిద్దుతున్న పారిశుధ్య కార్మికులు చలిలో పడుతున్న బాధలను చూసి వారికీ స్వేట్టర్లు అందజేశామని ఎస్ ఐ రామారావు తెలిపారు.. ప్రస్తుతం చలి తీవ్రత అధికంగా ఉండటంతో కార్మికులు కొంత ఇబ్బందికి గురవుతు మనకు సేవలందిస్తున్నారని అన్నారు..పారిశుధ్య కార్మికుల పాత్ర అనిర్వచనీయమని అందులో మహిళా కార్మికుల సేవలు అసమాన్యమని అందుకే వీరికి చలి తీవ్రత దృష్ట్యా నూలు స్వేట్టర్లు అందిచామని తెలిపారు.తమ కష్టాన్ని గుర్తించి తమకు స్వేట్టర్లు అందించిన పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావుకు మున్సిపాలిటీ కార్మికులు కృతజ్ఞతలు తెలిపారు.

# జవహర్ నగర్ లో రియల్టర్ హత్య

**మేడ్చల్: పెన్ పవర్:** జవహార్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఫోస్టర్ బిల్లా బాంగ్ స్కూల్ సమీపంలో రియాల్టర్ వ్యాపారి రత్నం హత్యకు గురయ్యారు. రత్నం నబైక్ పై వెళుతుండగా ప్లాన్ ప్రకారం బైక్ పై వెంబడించిన గుర్తు తెలియని వ్యక్తులు వేట కత్తి, వెపన్ తో షూట్ చేసి మరి అతి కిరాతకంగా నడిరోడ్డుపై దారుణానికి పాల్పడ్డారు. స్థానికుల సమాచారం మేరకు చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

# కమలంలో కలకలం...



**హైదరాబాద్, డిసెంబర్ 8, పెన్ పవర్:** తెలంగాణలోని బీజేపీ ఎమ్మెల్యేలు కట్టుతట్టుతప్పుతున్నట్లు కనిపిస్తుంది. గతంలో గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ కూడా పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. ఆయనపై పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకుంది. పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే ఆయన ఎమ్మెల్యే పదవిపై మాత్రం స్పీకర్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకపోవడంతో రాజాసింగ్ ఎమ్మెల్యేగానే కొనసాగుతున్నారు. అదే సమయంలో ఆయన తన మాటలను వెనక్కు తీసుకోవడం లేదు. ఇటీవల జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఉప ఎన్నికల సందర్భంగా కూడా రాజా సింగ్ పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యలు చేశారు. కానీ ఆయన విషయంలో బీజేపీ ఏమీ చేయలేకపోతుందన్న వ్యవహారం ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది.మరొకవైపు తాజాగా బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ప్రశంసించడం కూడా పార్టీలో చర్చనీయాంశమైంది. ఇటీవల ఆదిలాబాద్ జిల్లాలో పర్యటించిన ముఖ్యమంత్రి వెంట పాయల్ శంకర్ ఆసాంతం ఉన్నారు. ఎమ్మెల్యేగా ముఖ్యమంత్రి వెంట ఉండటం తప్పు కాదు. కానీ తర్వాత జరిగిన బహిరంగ సభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై ప్రశంసల జల్లు కురిపించడమే ఇప్పుడు పార్టీలో చర్చనీయాంశమైంది. జాతీయ స్థాయిలో కాంగ్రెస్, బీజేపీ ఉప్పు నిప్పుగా ఉంటాయి. అలాంటిది బీజేపీ ఎమ్మెల్యేగా ఉండి కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ నేతలు కూడా ప్రశంసించని రీతిలో పొగడ్తలు కురిపించడంపై పార్టీ రాష్ట్ర నేతలు కూడా సీరియస్ గా ఉన్నట్లు తెలిసింది.తన నియోజకవర్గానికి సంబంధించిన పనుల విషయంలో ముఖ్యమంత్రిని సభావేదికగా కోరవచ్చు. అంతే తప్ప బహిరంగ సభలో ముఖ్యమంత్రిపైనే సొంత పార్టీ నేతల కంటే ఎక్కువగా ప్రశంసించడం ఏంటన్న దానిపై ఇప్పటికే కొందరు నేతలు పాయల్ శంకర్ పై కేంద్ర నాయకత్వానికి ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఆయన మాట్లాడిన మాటలతో పాటు, పత్రికా క్లిప్పింగ్ లు కూడా జాతీయ నాయకత్వానికి పంపారని చెబుతున్నారు. పాయల్ శంకర్ మాత్రం ధీమాగా ఉన్నారు. రాజాసింగ్ నే ఏమీ చేయలేని పార్టీ నాయకత్వం తనను ఏమి చేస్తారన్న ధీమాలో పాయల్ శంకర్ ఉన్నట్లు కనపడుతుంది. మొత్తం మీద తెలంగాణబీజేపీ ఎమ్మెల్యేలు కట్టుతప్పుతున్నారన్న కామెంట్స్ పార్టీ వర్గాల నుంచి వినిపిస్తుంది.

# తెలంగాణ రాష్ట్ర రహదారుల్లో సరికొత్త శకం



**హైదరాబాద్, డిసెంబర్ 8, పెన్ పవర్:**
తెలంగాణలో రవాణా వ్యవస్థను మెరుగుపరిచేందుకు కీలకమైన హైదరాబాద్ – విజయవాడ నేషనల్ హైవే ను 8 లైన్ల రహదారిగా విస్తరించాలని ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. ఈ భారీ ప్రాజెక్టు అంచనా వ్యయం సుమారు రూ. 10,400 కోట్లుగా ఉంది. ప్రస్తుతం దీనికి సంబంధించి డీపీఆర్ తయారీ జరుగుతోంది. డీపీఆర్ ఖరారైన తర్వాత నిధులు మంజూరై.. నిర్మాణ పనులు వేగవంతం అవుతాయి. ఈ విస్తరణతో రెండు రాష్ట్రాల మధ్య ప్రయాణ సమయం తగ్గి, ట్రాఫిక్ రద్దీ సమస్య తీరుతుందని.. వాణిజ్య సంబంధాలు మెరుగుపడతాయని అధికారులు భావిస్తున్నారు.తెలంగాణ రాష్ట్ర రహదారుల రంగంలో సరికొత్త శకం మొదలుకానుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతిని.. తెలంగాణ రాజధాని హైదరాబాద్‌ను కలిపే కీలకమైన 'జాతీయ రహదారి 65 (%చీఎ%–65)'పై భారీ ప్రాజెక్టుకు ప్రణాళికలు సిద్ధమవుతున్నాయి. రవాణా రంగానికి జీవనాడిగా భావించే హైదరాబాద్ – విజయవాడ నేషనల్ హైవేను ఏకంగా 8 లైన్ల రహదారిగా విస్తరించడానికి రంగం సిద్ధమవుతోంది. ఈ మెగా ప్రాజెక్టు అంచనా వ్యయం దాదాపు రూ. 10,400 కోట్లుగా ఉండొచ్చని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం నాలుగు లైన్లుగా ఉన్న ఈ రహదారిని ఎనిమిది లైన్ల వరకు విస్తరించడం ద్వారా ప్రయాణ సమయం గణనీయంగా తగ్గుతుంది. అంతేకాక.. ఈ మార్గంలో తరచూ ఎదురయ్యే ట్రాఫిక్ రద్దీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుంది.ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించి వివరణాత్మక ప్రాజెక్టు నివేదిక సిద్ధమవుతోంది. డీపీఆర్ ఖరారు అయిన వెంటనే.. జాతీయ రహదారుల సంస్థ (%చీనూ×%) లేదా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధుల మంజూరు చేయడంతో... సాంకేతిక ఆమోదం లభిస్తుంది. సాంకేతిక అనుమతులు లభించిన వెంటనే.. ప్రాజెక్టును టెండరింగ్ ప్రక్రియ ద్వారా నిర్మాణ సంస్థలకు అప్పగిస్తారు. ఆ తర్వాత.. భూసేకరణ వంటి అంశాలను పూర్తి చేసి యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు మొదలుపెట్టనున్నారుఇదిలా ఉండగా.. తెలంగాణ రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ (%=ఉదీ%) నూతన ప్రాజెక్టుల నిర్మాణంలో రికార్డులను సృష్టిస్తూ వేగంగా దూసుకుపోతోంది. రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాలను సైతం హైదరాబాద్‌తో అనుసంధానించాలనే లక్ష్యంతో కొత్త జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారుల నిర్మాణాలను, ఉన్న రహదారుల విస్తరణ పనులను వేగవంతం చేస్తున్నారు. హైదరాబాద్ – విజయవాడ కారిడార్ విస్తరణతో ఈ మార్గంలో పరిశ్రమలు, లాజిస్టిక్స్ హబ్‌లు మరియు ఇతర వ్యాపార కార్యకలాపాలు పెరిగే అవకాశం ఉంది. ఇది రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి, ఉపాధి అవకాశాల కల్పనకు దోహదపడుతుంది.ఎనిమిది లైన్ల రహదారి వలన హైదరాబాద్ నుండి విజయవాడకు ప్రయాణించే ప్యాసింజర్ వాహనదారులు, అలాగే వస్తు రవాణా చేసే లారీలు వేగంగా.. సురక్షితంగా గమ్యస్థానాన్ని చేరుకోగలుగుతారు. తద్వారా.. ఇరు రాష్ట్రాల మధ్య వాణిజ్య సంబంధాలు మరింత మెరుగుపడతాయి.

# కోతుల సమస్యకు పరిష్కారం



**హైదరాబాద్, డిసెంబర్ 8, పెన్ పవర్:**
చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రైతులను ఇబ్బంది పెడుతున్న కోతుల బెడద సమస్యకు వినూత్న పరిష్కారంతో ముందుకు వచ్చారు. "రైతుల కోసం.. కోతులను పట్టుకుందాం" అనే నినాదంతో ఆయన ఒక ప్రత్యేక వాహనాన్ని రూపొందించారు. ఈ వాహనం గ్రామాల్లోకి వెళ్లి కోతులను బంధిస్తుంది. గత పదేళ్లలో ప్రభుత్వం కోతుల సమస్యను పరిష్కరించలేకపోయిందని విమర్శించిన ఎంపీ, ఈ ప్రత్యేక వాహనం ద్వారా పట్టుకున్న కోతులను వికారాబాద్ జిల్లా పరిధిలోని అటవీ ప్రాంతాల్లో వదిలివేస్తామని రైతులకు హామీ ఇచ్చారు. ఎంపీ తీసుకున్న ఈ చర్యపై ప్రజల నుంచి ప్రశంసలు వస్తున్నాయితెలంగాణ రాష్ట్రంలో రైతులను, ప్రజలను తీవ్రంగా ఇబ్బంది పెడుతున్న కోతుల బెడద సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడానికి చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఒక వినూత్నమైన ఆలోచనతో ముందుకు వచ్చారు. "రైతుల కోసం.. కోతులను పట్టుకుందాం" అనే నినాదంతో ఆయన ప్రారంభించిన ఈ ప్రత్యేక కార్యక్రమంపై స్థానిక ప్రజల నుంచి, ముఖ్యంగా రైతుల నుంచి విశేష ప్రశంసలు వ్యక్తమవుతున్నాయి. కోతుల సమస్య దేశవ్యాప్తంగా ఉందని... తాను పార్లమెంట్‌లో కూడా ఈ అంశాన్ని ప్రస్తావించినా.. ఏ శాఖ కూడా దీనిపై చర్యలు తీసుకుంటామని చెప్పలేదని చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.తెలంగాణలో దాదాపు 30 లక్షలకు పైగా కోతులు ఉన్నాయని అంచనా. గత పదేళ్లలో (2014 నుంచి) రెండు ప్రభుత్వాలు కేవలం వందల్లో మాత్రమే కోతులను పట్టుకోగలిగాయని.. ఇది సమస్య తీవ్రతకు నిదర్శనమని ఆయన గుర్తుచేశారు. ప్రభుత్వాలు సమస్యను పట్టించుకోకపోవడంతో.. తానే స్వయంగా రంగంలోకి దిగి ఈ సమస్య పరిష్కారానికి ఒక ప్రత్యేక వాహనాన్ని రూపొందించినట్లు వివరించారు.ఈ ప్రత్యేక వాహనం వికారాబాద్ జిల్లా కేంద్రంలో ప్రారంభించబడింది. ఈ వాహనం కోతుల బెడద ఎక్కువగా ఉన్న గ్రామాల్లోకి వెళ్లి శాస్త్రీయ పద్ధతిలో కోతులను బంధిస్తుంది. పట్టుకున్న కోతులను జిల్లా కలెక్టర్ సూచించిన విధంగా అటవీ ప్రాంతాల్లో సురక్షితంగా వదిలివేస్తామని ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి రైతులకు హామీ ఇచ్చారు. ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి తీసుకున్న ఈ నిర్ణయం రైతాంగానికి ఎంతో ఊరట కలిగించే అంశంగా మారింది. కోతులు పంటలను, పండ్లను నాశనం చేయడంతో రైతులు భారీగా నష్టపోతున్నారు.వ్యక్తిగతంగా ఒక ప్రజాప్రతినిధి ఈ సమస్యను పరిష్కరించడానికి ముందుకు రావడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే.. కొంతమంది రైతులు గతంలో కూడా ప్రైవేట్ వ్యక్తులు డబ్బులు తీసుకుని ఇలా కోతులను పట్టినప్పటికీ.. కొన్ని రోజులకే మరో కోతుల గుంపు గ్రామంలోకి వస్తోందని వాపోతున్నారు. ఈ నేపథ్యంలో.. ఎంపీ తీసుకున్న ఈ చర్య కోతుల సంఖ్యను నియంత్రించడానికి, బెడదను శాశ్వతంగా నివారించడానికి ఎంతవరకు దోహదపడుతుందో చూడాలి. కోతులను బంధించిన తర్వాత వాటిని వదిలే అటవీ ప్రాంతాల్లో తగినంత ఆహారం, ఆవాసం ఉండేలా చూసుకోవడం కూడా ముఖ్యమని నిపుణులు సూచిస్తున్నారు.

# నల్గొండలో హనీ ట్రాప్...

**నల్గొండ, డిసెంబర్8, పెన్ పవర్:**
సాధారణంగా మగాళ్ళకు మద పిచ్చి ఉంటుంది అంటారు. ఆడవాళ్ళు కనిపిస్తే చాలు అనుభవించాలనే కోరిక వారిని భూమ్మీద నిలబడనీయకుండా చేస్తుంది అంటారు . ఇటువంటి వారి వల్లే ఆడవారిపై అఘాయిత్యాలు జరుగుతుంటాయి. ఆమెది ఉమ్మడి నల్గొండ జిల్లా. ఉమ్మడి జిల్లాలో గత కొన్ని రోజులుగా పోలీసుల కు హనీ ట్రాప్ ఫిర్యాదులు 30వరకు రాగా, ఫిర్యాదు చేయని బాధితులు చాలామందే ఉన్నారని సమాచా రం. ఈ వలలో చిక్కుకున్న వారిలో యాదాద్రి జిల్లాకు చెందిన ఓ ఉద్యోగ సంఘం నేత ఉండగా, జిల్లా కేంద్రానికి చెందిన ఓ వ్యాపారి రూ.3లక్షల వరకు కిలాడీకి చెల్లించాడు. ఇటివల సూర్యాపేట జిల్లా కేంద్రానికి చెం దిన ఇద్దరు పిల్లల తండ్రి కూడా ఈ వలలో చిక్కుకొని చివరికి పోలీసులను ఆశ్రయించాడు.లక్షలకు లక్షల కొట్టేసిన ఈ కి లేడి భారీగా ఆస్తులు సంపాదించినట్టు సమాచారం. ఒక పకడ్బందీ ప్రణాళికతోనే ఆమె ఈ వలపు వల విసిరినట్టు తెలుస్తోంది.. ఈమె చేతిలో మోసపోయిన చాలా మంది రాజకీయ నాయకులు హయత్ నగర్ పోలీసులను ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఆమె వద్ద నుంచి పోలీసులు కొన్ని కీలక వీడియోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.వివాహం జరిగిన తొలి రోజుల్లో భర్తతో బాగానే ఉండేది. ఆ తర్వాతే ఆమె వలపు వలలు విసరడం మొదలుపెట్టింది. పురుషుల సెల్ నంబర్‌కు మహిళలు, మహిళల నంబర్‌కు పురుషులు వాట్సప్, గూగుల్ డ్యుయో ఇతర మాధ్యమాల ద్వారా వీడియో కాల్ చేస్తారు. ఎవరో తెలిసిన వారుగా భావించి వీడియో కాల్‌కు కనెక్ట్ అవ్వగానే అవతలి వ్యక్తి నగ్నంగా కనిపిస్తారు. ఇదేంటని మనం కాల్ కట్‌చేసినా జరగాల్సిందంతా జరిగిపోతుంది. నగ్నంగా ఉన్న వ్యక్తి మన వీడియో అత డి మొబైల్‌లో కనిపించగానే స్క్రీన్ షాట్ తీస్తారు. ఆ స్క్రీన్ షాట్‌లో మన ముఖం పూర్తిగా, ఒక మూ లకు అతడు లేదా ఆమె చిత్రం చిన్నగా నగ్నం గా కనిపిస్తుంది. మరికొన్ని ఉదాంతాల్లో సెల్ ఫోన్‌కు ఫ్రెండ్ రిక్వెస్ట్ లింక్ వస్తుంది. దీన్ని క్లిక్ చేయగానే అవతలి వైపు నుంచి కలుపుగోలుగా, స్నేహపూర్వకంగా మాట్లాడే మహిళ లేదా పురుషులు లైన్‌లోకి వస్తారు. వీడియో చాటింగ్ చేస్తారు. మత్తెక్కించే మాటలతో ఆర్థిక స్థోమత తెలుసుకోవడంతో పాటు సన్నిహితుల పేర్లు, వారి వాట్సప్ నంబర్లు అడిగి తెలుసుకుంటారు. చివరికి ఆ కిలాడీల మోజులోపడి ఇరువైపులా న్యూడ్ చాటింగ్‌కు సిద్ధమవుతారు. అయితే వారు ప్రతీ ఆడియో, వీడియో చాటింగ్‌ను రికార్డ్ చేస్తారు. ఇదేమీ తెలియని ఇవతలివారు చాటింగ్‌లో మితిమీరిన స్వేచ్ఛను ప్రదర్శిస్తారు. న్యూడ్ చాటింగ్ అనంతరం ఆ కిలాడీలు అసలైన వల విసురుతారు. వీడియో కాలింగ్ ద్వారా, ఫ్రెండ్ రిక్వెస్ట్ లింక్ ద్వారా చేసిన చాటింగ్ ఫొటోలను పోస్ట్‌చేసి అడిగినంత ఇవ్వాలని డిమాండ్ చేస్తారు. లేదంటే వాటిని సోషల్ మీడియాలో పెడతామని, వలపు మోజులో ఇచ్చిన సన్నిహితుల వాట్సప్ నంబర్లకు కూడా పోస్ట్‌చేస్తామని బెదిరిస్తారు. అడిగినంత డబ్బును ఫోన్‌పే, గూగుల్‌పే ఇతర మాధ్యమాల ద్వారా పంపాలని డిమాండ్ చేస్తారు. ఇవతలి వారి ఆర్థిక స్థోమత, మాట్లాడే తీరు ఆధారంగా వసూలు చేసి విడిచిపెడతారు. డబ్బు ఇచ్చుకోలేని వారికి నరకం చూపిస్తారు. దీంతో ఎదుర్కొంటున్న సమస్యను ఇతరులకు చెప్పలేక, పోలీసులకు ఫిర్యాదుచేస్తారమోననే భయంతో కిలాడీలు అడిగినంత ఇచ్చుకునే స్థోమతలేక మానసిక ఒత్తిడికి గురవుతుంటారుచాలా మందితో సన్నిహిత సంబంధాలను పెట్టుకుంది.. ఈ విషయం మొదటి భర్తకు తెలియడంతో ఆమెకు విడాకులు ఇచ్చాడు.మొదటి భర్త విడాకులు ఇవ్వడంతో కొద్దిరోజుల వరకు ఆమె బయటికి రాలేదు.. ఆ తర్వాత సూర్యాపేట జిల్లా పరిధిలో పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ కు దగ్గర అయింది.. అతడిని రెండవ పెళ్లి చేసుకుంది. స్టేషన్ హౌస్ ఆఫీసర్ ను చేస్తున్నప్పటికీ సదరు లేడి కామ క్రోదాన్ని అణుచుకోలేకపోయింది. చివరికి సంత పనుల కోసం వచ్చే కారు డ్రైవర్ ను కూడా మభ్యపెట్టి.. అతని వద్ద లక్షలు కాజేసిందంటే.. ఆమె కోరికలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థం చేసుకోవచ్చు. డ్రైవర్ తోని ఆమె ఆగిపోలేదు. చాలామంది రాజకీయ నాయకులు, పోలీసు అధికారులపై వలపు వల విసిరింది ఆ లేడి. వారితో సన్నిహితంగా ఉంటూనే ఆ దృశ్యాలను రహస్యంగా వీడియో తీసేది. ఆ వీడియోలను బయటపెడతానని వారిని బెదిరించేది. ఈ లేడి ట్రాప్ లో ఎంతో మంది రాజకీయ నాయకులు, పోలీసు అధికారులు పడ్డారు. లక్షలకు లక్షలు కోల్పోయారు..ఇప్పటికే ఈ మహిళపై రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎనిమిది కేసులు నమోదయ్యాయి. ఈవిడ గారి వ్యవహార శైలి చూసి.. సదరు పోలీస్ స్టేషన్ హౌస్ ఆఫీసర్ దూరం పెట్టాడు. ఈ కి లేడిని హయత్ నగర్ పోలీస్ అధికారులు అదుపులోకి తీసుకున్నట్టు తెలుస్తోంది.లక్షలకు లక్షల కొట్టేసిన ఈ కి లేడి భారీగా ఆస్తులు సంపాదించినట్టు సమాచారం. ఒక పకడ్బందీ ప్రణాళికతోనే ఆమె ఈ వలపు వల విసిరినట్టు తెలుస్తోంది.. ఈమె చేతిలో మోసపోయిన చాలా మంది రాజకీయ నాయకులు హయత్ నగర్ పోలీసులను ఆశ్రయిస్తున్నట్టు సమాచారం. ఆమె వద్ద నుంచి పోలీసులు కొన్ని కీలక వీడియోలను స్వాధీనం చేసుకున్నట్లు తెలుస్తోంది.

# జాతీయనేతలు ఎవరు..

**హైదరాబాద్ పెన్ పవర్:**
జాతీయ రాజకీయాల్లో రాణించాలని, గుర్తింపు సాధించాలని చాలామంది నేతలు కోరుకుంటారు. అందులో సక్సెస్ అయ్యేది కొందరే. సాధారణంగా రాష్ట్రాల్లో రాజకీయం చేసేవారు కేంద్ర రాజకీయాలకు ఇష్టపడరు. కానీ తెలంగాణలో కేసీఆర్ వంటి వారు దేశ ప్రధాని అయిపోవాలని కలగన్నారు. చంద్రబాబు కంటే తన ఇమేజ్ ఎక్కువని భ్రమపడ్డారు. అయితే ఇలా జాతీయ రాజకీయాల్లోకి వెళ్లి గర్జించాలనుకున్న ఆయన తన కుమారుడి రాజకీయ భవిష్యత్తును ప్రమాదంలో పెట్టేశారు. కుమార్తెను కేంద్రమంత్రిగా చేసే అవకాశం వచ్చింది కానీ.. అదే కేంద్రంతో కయ్యానికి కాలు దువ్వారు. ఆమె జైలు జీవితానికి కారణం అయ్యారు. జైలు నుంచి వచ్చిన ఆమెను పార్టీ నుంచి బహిష్కరించారు.చంద్రబాబుకు ఇప్పుడే కాదు చాలాసార్లు జాతీయ రాజకీయాల్లో అవకాశం వచ్చింది. కానీ ఆయన మాత్రం రాష్ట్ర రాజకీయాల్లోనే ఉండాలని ఆసక్తి చూపారు. ఉమ్మడి ఏపీ లోను, నవ్యాంధ్రప్రదేశ్ లోను రాష్ట్రం మాత్రమే అభివృద్ధి చేయాలని కంకణం కట్టుకున్నారు. దేశ రాజకీయాల విషయంలో భ్రమ పడలేదు. 2018లో మోడీ నాయకత్వాన్ని వ్యతిరేకించి ఎన్డీఏ నుంచి బయటకు వచ్చారు. ఆ సమయంలో సైతం తానేదో ఈ దేశానికి ప్రధాని అయిపోతానని చెప్పలేదు. ఏపీకి తగు రీతిలో న్యాయం జరగలేదని మాత్రమే ఎదురు తిరిగారు. చంద్రబాబు ఎన్నడు నేల విడిచి సాము చేయలేదు. వాస్తవాన్ని గుర్తించి మాత్రమే రాజకీయాలు చేశారు.ప్రస్తుతం తెలుగు రాష్ట్రాల్లో రాజకీయాలు అంటే చంద్రబాబు, రేవంత్, కెసిఆర్, జగన్మోహన్ రెడ్డి చుట్టూ నడిచాయి. ఇందులో జాతీయ పార్టీగా ఉన్న కాంగ్రెస్ నుంచి ముఖ్యమంత్రి అయ్యారు రేవంత్ రెడ్డి. ఆయన విషయాన్ని పక్కన పెడదాం. ఎందుకంటే కాంగ్రెస్ జాతీయస్థాయిలో తమ పార్టీ వ్యవహారాలను చూసుకుంటుంది కాబట్టి. 2019లో బిజెపి పరోక్ష సహకారంతో అధికారంలోకి వచ్చారు జగన్. ఒకటి కాదు రెండు కాదు 22 ఎంపీ స్థానాలతో మంచి విజయం సాధించారు. బిజెపికి పరోక్షంగా సహకారం అందించారు. బిజెపి సహకారాన్ని తీసుకున్నారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎంపీలను ఉత్సవ విగ్రహాలుగా మార్చేశారు. ఒకరిద్దరు ఎంపీలు తప్ప అందరూ డమ్మీలే. కెసిఆర్ పరిస్థితి కూడా అదే. తనను తాను రాజుగా ప్రకటించుకున్నారు. ఇతర రాజకీయ పార్టీలు, జాతీయ పార్టీలను శత్రువులుగా మార్చుకున్నారు.కానీ చంద్రబాబు అలా కాదు. జాతీయ రాజకీయాల్లో తనకంటూ ఒక ముద్ర చాటుకునే ప్రయత్నం చేశారే తప్ప.. తానే కింగ్ అని భావించలేదు. అటల్ బిహారీ వాజ్పేయి హయాంలో జిఎంసి బాలయోగిని లోక్సభ స్పీకర్ గా ఎంపిక చేయడంలో చంద్రబాబు కృషి ఉంది. ఒక ఎర్రం నాయుడు, ఒక అశోక్ గజపతి రాజు,, ఓ సుజనా చౌదరి, ఓ రామ్మోహన్ నాయుడు, ఓ పెమ్మసాని చంద్రశేఖర్.. ఇలా చెప్పుకుంటూ పోతే ఎంతోమంది కేంద్రమంత్రులు అయ్యారు టిడిపి హయాంలో. కానీ తన రాజకీయ ప్రయోజనాల కోసం మాత్రమే జగన్మోహన్ రెడ్డి కేంద్ర పెద్దలతో సఖ్యత ఏర్పరచుకున్నారే తప్ప.. ఒక్కరంటే ఒక్కరికి రాజకీయ ప్రయోజనాలు కల్పించారా? కెసిఆర్ పరిస్థితి కూడా అదే. తాను ఒక సీనియర్ అని ఎక్కువగా విర్రవీగుతుంటారు. జాతీయస్థాయిలో ముద్రచాటి ఈ దేశానికి ప్రధాని అయిపోవాలని కలలు కన్నారు. సొంత కుమార్తెకు కేంద్రమంత్రి పదవి వచ్చే అవకాశం ఉన్న.. పొందలేకపోయారు కేసీఆర్. ఇలా ఎలా చూసుకున్నా కెసిఆర్, జగన్మోహన్ రెడ్డి కంటే చంద్రబాబు జాతీయ స్థాయిలో బలమైన ఉనికి చాటుకున్న వారే.

# కుళ్లుకుంటున్న ప్రపంచ మీడియా

**హైదరాబాద్ పెన్ పవర్:**
అమెరికా భారత్‌పై టారిఫ్‌లు విధించి, రష్యాపై ఆంక్షలు విధిస్తున్న నేపథ్యంలో, రష్యా అధ్యక్షుడు పుతిన్ భారత్ పర్యటనకు వచ్చారు. రష్యా నుంచి అయిల్ కొనుగోలు కారణంగా అమెరికాకు సమస్యా.. లేక భారతే అమెరికాకు సమస్యగా మారిందా అన్న సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ఇదే విషయమై తాజాగా రష్యా అధ్యక్షుడు పుతిన్ కూడా స్పందించారు. అసలు సమస్య ఏమిటని నిలదీశారు. రష్యా నుంచి భారత్ అయిల్ కొనడం తప్పయితే.. రష్యా నుంచి అమెరికా యురేనియం ఫ్యూయల్ కొనడం కూడా తప్పు కదా అన్ని ప్రశ్నించారు. దీనికి ట్రంప్ వద్ద సమాధానం లేదు.విదేశీ మీడియా, సామాజిక మాధ్యమాల్లో భారత్%-%రష్యా బంధం దృష్టాంతంమోదీ, పుతిన్ భేటీ సంగీతాన్ని విదేశీ పత్రికలు, కార్టూన్లు ప్రతికూలంగా సాంఘిక మాధ్యమాల్లో ప్రచారం చేస్తున్నారు. రష్యా సోషల్ నెట్‌వర్క్‌లో కూడా ట్రంప్‌ను ప్రతినాయకుడిగా చూపించే పోస్ట్‌లు వ్యాప్తి చెందుతున్నాయి. ఈ చర్యలు భారత%-%రష్యా సఖ్యతకు వ్యతిరేకంగా ఇతర దేశాల ఆందోళనను ప్రతిబింబిస్తాయి.భారత్‌లో రష్యా అధ్యక్షుడు పుతిన్ పర్యటన వేళ పాకిస్తాన్ అరుణాచల్ ప్రదేశ్‌ను చైనా భాగంగా ప్రకటించి సంబంధ వివాదాలను పుట్టించాలని యత్నించింది. రక్షణ మంత్రి దర్శకత్వంలో భారతంలో పాకిస్తాన్ సింధ్ ప్రాంతం కలవ నాటకి సూచనలు వచ్చినప్పటికీ, పాకిస్తాన్ ఈ రంగంలో లాంటి చర్యలతో విభేదాల్ని ఆశ్చర్యపరుస్తోంది. చైనా భాగస్వామ్యంతో పాకిస్తాన్ ఈ అంశంలో ప్రాధాన్యత చూపిస్తూ భారత నీతులకు వ్యతిరేఖ పోలికలను ప్రేరేపిస్తోంది.భారత%-%రష్యా పరస్పర నమ్మకం, విశ్వాసం పెంపొందిస్తూ, రెండు దళాలు సత్సంబంధాలు మెరుగుపరచుకునేందుకు సంతకాలు చేసుకున్నాయి. ఉగ్రవాదంపై టోక రాష్ట్రాలతో కలిసి




పోరాడడానికి వివరమైన ఒప్పందాలు జరిగాయి. మల్టీ పొలార్ విధానాన్ని సమర్థిస్తూ, విజన్ 2030 దిశగా వంద బిలియన్ డాలర్ల ఒప్పందాన్ని ఏర్పరచారు.రిలాస్ (రెసిప్రోకల్ సపోర్ట్ ఆఫ్ లాజిస్టికల్ ఎక్స్ఛేంజ్) ఒప్పందంపై చర్చలు జరుగుతున్నప్పటికీ ఇప్పటి దాకా సంతకాలు కాలేదు. ఈ సహకారాలతో భారత్, రష్యా రెండూ లాభాలు పొందాలని భావిస్తున్నారు. ప్రత్యేకంగా రష్యాకు భారత వనరులు అందించడం మరియు రష్యాకు తప్పకుండా ఫ్రీ వీసా అందించే ప్రయత్నాలు జరుగుతున్నాయి.ఈ పరిణామాలు భారతదేశం, రష్యా మధ్య రాజకీయ, ఆర్థిక, సైనిక సంబంధాలను మరింత గాఢతరం చేస్తూ, వైశ్విక రాజకీయాల్లో వాటి స్థానాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి. పక్కపక్కనే, సమీప ప్రాంతీయ దేశాలు, ముఖ్యంగా పాకిస్తాన్, ఈ బంధాన్ని వ్యతిరేకిస్తూ వ్యూహాత్మక ప్రతిస్పందనలు చూపిస్తున్నాయి.

# స్మృతి మంధాన పెళ్లి రద్దు..

**హైదరాబాద్ పెన్ పవర్:**
భారత మహిళా క్రికెటర్ స్మృతి మంధాన – మ్యూజిక్ డైరెక్టర్ పలాశ్ ముచ్చల్ పెళ్లి రద్దు అయ్యింది. ఈ విషయాన్ని స్మృతి మంధాన సోషల్ మీడియా ద్వారా ప్రకటించారు. పలాశ్ ముచ్చల్‌తో తన పెళ్లి రద్దయినట్లు స్మృతి మంధాన ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. ముందుగా నిర్ణయించిన ప్రకారం స్మృతి మంధాన పలాశ్ ముచ్చల్ వివాహం నవంబర్ 29న జరగాల్సి ఉంది. అయితే ముహూర్తానికి కొన్ని గంటల ముందు స్మృతి మంధాన తండ్రి అనారోగ్యానికి గురికావటం, ఆ తర్వాత పలాశ్ ముచ్చల్ అస్వస్థత తదితర కారణాలతో వీరి వివాహం వాయిదా పడింది. ఆ తర్వాత ఎన్నో వార్తలు ప్రచారంలోకివచ్చాయి. ఈ క్రమంలోనే పెళ్లిపై కీలక ప్రకటన చేశారు స్మృతి మంధానకొన్ని వారాలుగా తన జీవితం చుట్టూ చాలా ఊహాగానాలు నడిచాయన్న స్మృతి మంధాన.. ఇలాంటి సమయంలో తాను మాట్లాడటం చాలా ముఖ్యమంటూ ఇన్‌స్టా స్టోరీలో రాసుకొచ్చారు. సాధారణంగా తాను అన్నీ గోప్యంగా ఉండాలనుకునే వ్యక్తినని కానీ.. పెళ్లి రద్దయిందని అందరికీ స్పష్టంగా చెప్పాలనుకుంటున్నానని రాసుకొచ్చారు. ఈ విషయాన్ని ఇక్కడితో ముగించాలని.. రెండు కుటుంబాల గోప్యతను గౌరవించాలని స్మృతి మంధాన కోరారు. జీవితంలో ముందుకెళ్లేందుకు స్పేస్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. భారతదేశం తరుపున మరిన్ని మ్యాచ్‌లు ఆడి, ట్రోఫీలు గెలుస్తానని.. దేశాన్ని అత్యున్నత స్థాయిలో నిలిపేందుకు ప్రయత్నిస్తానని రాసుకొచ్చారు, తనకు మద్దతుగా నిలిచిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు.మరోవైపు స్మృతి మంధానతో పెళ్లి రద్దుపై పలాశ్ ముచ్చల్ స్పందించారు. తన పర్సనల్ రిలేషన్‌షిప్



ముగించాలనే నిర్ణయానికి వచ్చినట్లు సోషల్ మీడియాలో అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు ఇన్‌స్టాలో ఎమోషనల్ స్టోరీ రాసుకొచ్చారు. జీవితంలో ముందుకు సాగడానికి.. వ్యక్తిగత సంబంధాల నుంచి బయటకు వస్తున్నానంటూ ఇన్‌స్టా స్టోరీ షేర్ చేశారు. నిరాధారమైన రూమర్ల గురించి ప్రజలు స్పందించిన విధానం తనకు చాలా కష్టంగా తోచిందన్న పలాశ్ ముచ్చల్.. గాసిప్ ఆధారంగా ఒకరిపై నిర్ణయానికి రావడం మానుకోవాలని ప్రజలకు సూచించారు. మన మాటలు ఎంతలా గాయపరుస్తాయనేదీ మనం అసలు ఊహించలేమని రాసుకొచ్చారు. ప్రస్తుతం తన జీవితంలోనే అత్యంత క్లిష్టమైన దశలో ఉన్నానన్న ముచ్చల్.. ఈ దశను ఎదుర్కొంటానని రాసుకొచ్చారు. మరోవైపు తన గురించి ఆన్‌లైన్‌లో తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటానని పలాశ్ ముచ్చల్ హెచ్చరించారు. ఈ కష్ట సమయంలో తనకు అండగా నిలిచిన వారికి ధన్యవాదాలు తెలియజేశారు.

# పాకిస్తాన్ కు చుక్కలు చూపిస్తున్న బెలూచిస్తాన్

**హైదరాబాద్ పెన్ పవర్:**
బలూచిస్తాన్.. పాకిస్తాన్ నుంచి విడిపోయి స్వతంత్రంగా ఉండాలని కోరుకుంటోంది. ఇది పాకిస్తాన్‌లో అతిపెద్ద రాష్ట్ర జనాభా తక్కువగా ఉన్నా.. విస్తీర్ణం పరంగా 45 శాతం ఉంటుంది. అభివృద్ధికి దూరంగా ఉంటున్న ఇక్కడి ప్రజలు స్వతంత్ర దేశం కోసం పోరాడుతున్నారు. పాకిస్తాన్ ప్రభుత్వంపై, సైన్యంపై బలూచ్ లిబరేసన్ ఆర్మీ(బీఎల్ఏ)పేరుతో తిరుగుబాటు చేస్తున్నారు. దాడులు చేస్తున్నారు. విధ్వంసం సృష్టిస్తున్నారు. తాజాగా గడచిని 27 గంటల్లో 48 దాడులు చేశారు. దీంతో పెద్ద ఎత్తున ప్రభుత్వ ఆస్తులు ధ్వంసమయ్యాయి. కమ్యూనికేషన్ వ్యవస్థ ధ్వంసమైంది. 29 మంది పాకిస్తాన్ సైనికులు మరణించారు.ఇక పాకిస్తాన్‌లోని బలూచిస్తాన్‌లో అరుదైన మినరల్స్ కోసం అమెరికా, చైనా పోటీ పడుతున్నాయి. పాకిస్తాన్ సైనికుల

అనుమతితో ఇరు దేశాలు మైనింగ్ నిర్వహిస్తున్నాయి. దీనికి సంబంధించిన ప్రధాన కార్యాలయంపై బలూచ్ యువతి ఆత్మాహుతి దాడి చేసింది. కీలక మినరల్స్ స్థావరం ధ్వంసమైంది. బీఎల్ఏ గెరిల్లా ఆర్మీ ఇద్దరు చైనీయులను కిడ్నాప్ చేసింది. మరో గని సమీపంలో 15 మందిని ఎత్తుకెళ్లారు. ఇక ఈ ఏడాది ఇప్పటి వరకు జఫర్ ఎక్స్‌ప్రెస్‌పై ఆరుసార్లు బీఎల్ఏ దాడి చేసింది.చైనా పాకిస్తాన్‌లో తమ పౌరుల భద్రతపై ఆందోళన వ్యక్తం చేసి ఏరియల్ సర్వేలు చేపట్టింది. పాకిస్తాన్ సైన్యం, ప్రభుత్వం అధికారిక ప్రకటనలు జారీ చేయకపోవడం ఆశ్చర్యకరం. సీపీఈసీ ప్రాజెక్టులపై దాడులు పాక్%-%చైనా సంబంధాలను ప్రభావితం చేస్తున్నాయి. మరోవైపు కిడ్నాప్‌ల వెనుక అమెరికా హస్తం ఉందని చైనా అనుమానిస్తోంది. పాకిస్తాన్ సహకారంతో ఈ కిడ్నాప్‌లు జరిగాయని భావిస్తోంది.బీఎల్ఏ చైనీయుల విడుదలకు డిమాండ్లు పెడుతోంది, పాకిస్తాన్ బలహీన స్థితిలోకి చిక్కుకుంది. ఈ సంఘటనలు బలూచిస్తాన్ విభజనవాదాన్ని మరింత బలోపేతం చేస్తున్నాయి. మరోవైపు ఈ దాడులు, కిడ్నాప్‌లపై పాకిస్తాన్ ప్రభుత్వం, ఆర్మీ నుంచి ఎలాంటి ప్రకటన రావడం లేదు. నాయకులు మాట్లాడడం లేదు.

## కోటి సంతకాలు పూర్తి అయ్యాయా..

**హైదరాబాద్ పెన్ పవర్:** జగన్మోహన్ రెడ్డి దేనిని సీరియస్ గా తీసుకోవడం లేదు. తాను బెంగళూరులో ఉంటాను మీరు పోరాటం చేయండి అన్నట్టు ఉంది ఆయన పరిస్థితి. కూటమి ప్రభుత్వంపై పిలుపునిచ్చిన ఒక్క ఆందోళన కార్యక్రమంలో సైతం జగన్మోహన్ రెడ్డి కనిపించలేదు. ఆయన ఎప్పుడూ ప్రెస్ మీట్లకు పరిమితం అవుతున్నారు. సజ్జల రామకృష్ణారెడ్డి 175 నియోజకవర్గాల నేతలతో టచ్ లోకి వస్తున్నారు. వారికి ఆదేశాలు ఇచ్చి ఏవేవో కార్యక్రమాలను చేయిస్తున్నారు. వాటినే గ్రాండ్ సక్సెస్ అని చెప్పి ప్రకటనలు ఇస్తున్నారు. అనుకూల మీడియాలో చెప్పిస్తున్నారు. అయితే తాజాగా కోటి సంతకాల కార్యక్రమం పూర్తయిందని.. ఆ కోటి సంతకాలను రాష్ట్ర గవర్నర్కు నివేదిస్తామని జగన్మోహన్ రెడ్డి ప్రకటించారు. అయితే ఈ కోటి సంతకాలపై రకరకాల ప్రచారం సాగుతోంది.ఐదు కోట్ల మంది జనాభా ఉన్నారు. కోటి సంతకాలు అంటే ప్రతి ఐదుగురిలో ఒకరు విధిగా సంతకం చేయాలి. ఇప్పుడు కోటి సంతకాలు పూర్తయ్యాయని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం చెబుతోంది. అయితే ఈ సంతకాలు ఎలా చేశారు అన్నది ఇప్పుడు ప్రశ్న. పైగా దాదాపు 100 నియోజకవర్గాల్లో వైసీపీ కార్యకర్తల అంతంత మాత్రమే. చాలామంది నేతలు నియోజకవర్గాలను పట్టించుకోవడం లేదు. ఇప్పటికీ అందుబాటులో రావడం లేదు. అటువంటి చోట్ల ప్రజలు సంతకాలు చేశారా? ఏదో యాంకర్ శ్యామల లాంటి వారు హైదరాబాదులో శిబిరాలు నిర్వహించి సంతకాలను సేకరించారు. పోనీ ఆమెలా ఏపీలో ఏ నియోజకవర్గంలో అటువంటి ప్రయత్నం జరిగింది? ఇప్పుడు పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది కూడా.జగన్మోహన్ రెడ్డి కోటి సంతకాలు అనేసరికి అనేక రకాల సందేహాలు వచ్చాయి. అయితే కూటమి ప్రభుత్వం ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేసిందని ఈ సంతకాలు అని చెప్పుకొచ్చారు. కానీ గతంలో ఆయన తుఫాన్లు సంభవించిన సమయంలో సైతం కోటి రూపాయల విరాళం ప్రకటించిన సందర్భాలు ఉన్నాయి. కానీ ఆ డబ్బులు ఇచ్చిన దాఖలాలు లేవు. ఖర్చుపెట్టిన దాఖలాలు కూడా లేవు. ఎవరైనా ముఖ్యమంత్రి సహాయనిధికి సాయం అందిస్తారు. జగన్మోహన్ రెడ్డి మాత్రం తానే సొంతంగా ఖర్చు పెడతానని చెప్పి కొంచెం కొంచెం తిట్లు పంపించి చేతులు దులుపుకున్నారు. ఇప్పుడు అదే మాదిరిగా కోటి సంతకాల సేకరణ ఉంటుందని సెటైర్లు పడుతున్నాయి. ఏదైనా పార్టీ కార్యక్రమం చేసినప్పుడు సీరియస్గా చేయాలి తప్ప.. ఇలా చేస్తే మాత్రం వికటించే పరిస్థితిలే అధికం. ఆ అంశంపై ఉన్న సీరియస్ నెస్ తగ్గుతుంది.

## రంగంలోకి గంటా వారసుడు...



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలుగుదేశం పార్టీలో చాలామంది సీనియర్ నేతలు ఉన్నారు. పార్టీ ఆవిర్భావం నుంచి పనిచేస్తున్న నేతలు ఉన్నారు. అయితే అటువంటి వారిలో చాలామంది క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకున్నారు. తమ వారసులకు అవకాశాలు ఇచ్చారు. ఒకరిద్దరు తప్ప మిగతా వారంతా తమ వారసులకు టిక్కెట్లు ఇప్పించుకుని గెలిపించుకోగలిగారు. అశోక్ గజపతి రోజు తో పాటు యనమల రామకృష్ణుడు లాంటి నేతలు తమ వారసులను రాజకీయాల్లోకి తెచ్చి సక్సెస్ అయ్యారు. వచ్చే ఎన్నికల్లో యనమల రామకృష్ణుడు లాంటి నేతలు సైతం తమ వారసులను పోటీ చేయించి క్రియాశీలక రాజకీయాల నుంచి తప్పుకోవాలని చూస్తున్నారు. అయితే ఆ జాబితాలోకి వచ్చారు మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావు. వచ్చే ఎన్నికల నాటికి క్రియాశీలక రాజకీయాల నుంచి గంటా తప్పుకుంటారని ప్రచారం సాగుతోంది. ఇటీవల తన పుట్టినరోజు వేడుకల్లో సైతం ఇదే తరహా సంకేతాలు ఇచ్చినట్లు సమాచారం. వచ్చే ఎన్నికల్లో తన బదులు కుమారుడు గంటా రవితేజ పోటీ చేస్తారని గంటా శ్రీనివాసరావు సన్నిహితుల వద్ద తన మనసులో ఉన్న మాటను వ్యక్తం చేశారట. ఇప్పటికే అధినేత చంద్రబాబు సైతం గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం.ప్రకాశం జిల్లానుంచి వ్యాపారరీత్యా విశాఖలో అడుగుపెట్టారు గంటా శ్రీనివాసరావు. విశాఖ రాజకీయాల్లో తనదైన ముద్ర చాటుకుంటూ వస్తున్నారు. డబుల్ హ్యాట్రిక్ విజయం సాధించిన నేతగా కూడా గుర్తింపు పొందారు. ఒకసారి ఎంపీగా.. ఐదు సార్లు ఎమ్మెల్యేగా గెలిచిన చరిత్ర ఆయనది. ఒకచోట గెలిస్తే మరోసారి అక్కడ ఆయన ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేదు. అయితే ఇప్పుడు రెండోసారి ఆయన భీమిలి నుంచి గెలిచారు. అయితే సుదీర్ఘకాలం మంత్రిగా వ్యవహరించిన ఆయనకు సమీకరణలో భాగంగా ఈసారి అవకాశం లేకుండా పోయింది. చివరి నిమిషం వరకు భీమిలి సీటు ఇస్తారా? ఇవ్వరా? అనే అనుమానం ఉండేది. కానీ చంద్రబాబు ఆయనకు చివరి నిమిషంలో అవకాశం ఇచ్చారు. మాజీ మంత్రి అవంతి శ్రీనివాసరావు పై పోటీ చేసిన గంటా ఏకంగా 90 వేలకు పైగా ఓట్ల తేడాతో గెలిచారు. దీంతో ఆయనకు మంత్రి పదవి ఖాయమని అంతా అంచనా వేశారు. కానీ వివిధ సమీకరణలో మాత్రం ఆయనకు చాన్స్ దక్కకుండా పోయింది.ప్రస్తుతం భీమిలి నియోజకవర్గంలో గంటా శ్రీనివాసరావు కంటే ఆయన కుమారుడు రవితేజ చాలా యాక్టివ్ గా ఉన్నట్లు తెలుస్తోంది. ఒక్క మాటలో చెప్పాలంటే షాడో ఎమ్మెల్యే ఆయనేనని ప్రచారం జరుగుతోంది. వచ్చే ఎన్నికల్లో రవితేజ తో పోటీ చేయించాలని గంటా శ్రీనివాసరావు భావిస్తున్నారు. మొన్న ఆ మధ్యన లోకేష్ కు మద్దతుగా విశాఖ నగరవ్యాప్తంగా భారీ హోర్డింగులు ఏర్పాటు చేశారు. భవిష్యత్తులో లోకేష్ టీంలో గంటా రవితేజ ఉండబోతున్నట్లు ప్రచారం సాగుతోంది. దానికి తగ్గట్టుగానే గంటా రవితేజ ప్రమోట్ చేసే పనిలో పడ్డారు. అందులో భాగంగా ఇటీవల తన పుట్టినరోజు వేడుకల్లో సైతం కుమారుడు పోటీపై క్లారిటీ ఇచ్చేశారు గంటా. టిడిపి శ్రేణులు సైతం అందుకు ఫిక్స్ అయిపోయాయి కూడా.

## కేంద్ర మంత్రి
## రామ్మోహననాయుడు ఫెయల్యూరేనా

**హైదరాబాద్ పెన్ పవర్:** ఇండిగో విమాన ప్రయాణికులకు ఇబ్బందులు కొనసాగుతున్నాయి. ఒక్కరోజే వెయ్యి విమాన సర్వీసులు రద్దుతో ప్రయాణికుల ఇబ్బందులు పడుతున్నారు.ఈరోజు కూడా ఇండిగో ఫ్లైట్ సర్వీసుల రద్దుతో ఎయిర్‌పోర్ట్‌లలో పడిగాపులు కాస్తూనే ఉన్నారు. ఈ నెల 15లోగా సమస్య పరిష్కారం ఇండిగో సీఈవో అవుతుందంటున్నారు. సిబ్బంది కొరతను దృష్టిలో పెట్టుకునే విమానాల్ని రద్దు చేశామని అన్నారు. సిస్టమ్ రీబూట్ వల్ల విమానాలు రద్దు చేయాల్సి వస్తుందని ఇండిగో సీఈవో తెలిపారు. అయితే ఈ వివాదం పౌరవిమానయాన శాఖ మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు మెడకు చుట్టుకునేలా కనిపిస్తుంది. ప్రధాని నరేంద్ర మోదీ సయితం ఈ పరిస్థితిపై సీరియస్ అయినట్లు తెలిసింది.పౌర విమానయాన శాఖలో డీజీసీఏ నిబంధనలను తెచ్చి ఏడాదవుతున్నప్పటికీ ఇండిగో సన్నద్ధతపై కనీసం అధికారులు దృష్టి పెట్టకపోవడంపై ప్రధాని మోదీ ఒకింత అసహనానికి గురయినట్లు చెబుతున్నారు. అసంతృప్తిని వ్యక్తం చేసినట్లు తెలిసింది. పౌర విమానయాన శాఖను పర్యవేక్షిస్తున్న మంత్రి కింజారపు రామ్మోహన్ నాయుడు కూడా దీనికి బాధ్యత తీసుకోవాలంటూ జాతీయ మీడియాలో హోరెత్తిపోతుంది. దీంతో ప్రధాని నరేంద్ర మోదీ నేరుగా రంగంలోకి దిగి కేంద్ర పౌరవిమాన యాన శాఖ అధికారులతో మాట్లాడినట్లు చెబుతున్నారు. జాతీయ మీడియాలో ప్రయాణికుల అవస్థలపై వరస కథనాలు రావడంతో కేంద్ర ప్రభుత్వం కూడా అప్రమత్తమై నష్ట నివారణ చర్యలు చేపట్టింది.ఇండిగో వివాదంపై ప్రత్యేకంగా కమిటీ వేసి విచారణకు ఆదేశించామని కేంద్ర పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. ప్రయాణికులకు అత్యవసరంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని, రేపు రాత్రి 8 గంటలలోపు రీఫండ్ చేయాలని ఇండిగోను ఆదేశించామని తెలిపారు.విమాన టికెట్ల ధరలు పెంచకూడదని ఆదేశాలు ఇచ్చామన్నార. కమిటీ నివేదిక ఆధారంగా చర్యలు తీసుకుంటామని మంత్రి రామ్మోహన్ నాయుడు చెప్పారు. రైల్వేశాఖ ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేసిందని, ప్రయాణికులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలని ఆదేశించామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు తెలిపారు. మొత్తం మీద ఇండిగో సంక్షోభం తెలుగుదేశం పార్టీకి చెందిన రామ్మోహన్ నాయుడు మెడకు చుట్టుకునేలా కనపడుతుంది. అయితే ఇండిగో కావాలనే చేసిందన్న అనుమానాల నేపథ్యంలో కేంద్ర ప్రభుత్వం దీనిపై ఉన్నతస్థాయి దర్యాప్తునకు కూడా ఆదేశించింది.

## ఆన్ లైన్ లో పందెం కోళ్లు...



**హైదరాబాద్ పెన్ పవర్:** సంక్రాంతి అనగానే తెలుగు వారికి గోదావరి జిల్లాల్లో జరిగే కోడి పందేలు గుర్తుకువస్తాయి. భీమవరం పరిసరాల్లో పందేలకు ఉండే డిమాండ్‌కు తగ్గట్టే పుంజుల విషయంలో శ్రద్ధ పెడతారు. ఉమ్మడి గోదావరి జిల్లాల్లో నాటుకోళ్ల పెంపక సెంటర్లు 200లకు పైగా ఉన్నాయి.సంక్రాంతి సీజన్‌లో వీటి విక్రయాల ద్వారా రూ.15 కోట్ల పైనే వ్యాపారం జరుగుతుంది. గతంలో కోడిపుంజులు కొనాలంటే వాటిని పెంచేవారి వద్దకు వెళ్లి కొనేవారు. ఇప్పుడు ఆన్‌లైన్‌లోనూ వాటిని అమ్ముతున్నారు.పందెం కోళ్లకు శిక్షణను ఇవ్వడంతో పాటు మేత, మందులకు ఒక్కో పుంజుకు రూ.20,000–రూ.25,000 వరకు ఖర్చుచేస్తారు. ఒక్కో పుంజు రూ.50 వేల నుంచి రూ.లక్షల్లో ధర పలుకుతుంది. ఫేస్‌బుక్‌తో పాటు ఇన్‌స్టాగ్రామ్, యూట్యూబ్‌ను వాడుకుంటూ భీమవరం, తాడేపల్లిగూడెం, కోనసీమ వంటి ప్రాంతాల్లోని కొందరు వీటిని అమ్ముతున్నారు. ఆ కోళ్లను సంబంధించిన వివరాలు అన్నీ చెబుతున్నారు. కోళ్లను ఇస్తున్న శిక్షణ, ఆహారం వంటి వివరాలపై రీల్స్ చేసి పెడుతున్నారు. అంతేకాదు, ఈ–కామర్స్ వెబ్‌సైట్లలోనూ పందెం కోళ్లు దర్శనమిస్తున్నాయి.సంక్రాంతి సంబరాలు మరి కొద్దిరోజుల్లో ప్రారంభం కానున్నాయి. వందల కోట్లలో జరిగే పందేలు కావడంతో పందెం కోళ్లు మామూలుగా ఉండవు. బాడీ బిల్డింగ్ లేదా కుస్తీ పోటీల్లో దిగేటప్పుడు ఎలా తర్ఫీదు పొందుతారో అచ్చం అలానే పందెం కోళ్లను సిద్ధం చేస్తారు. పందేలు వందల కోట్లలో ఉంటే పందెం కోళ్లు ఎంత ధర పలుకుతుంటాయో తెలుసా..గోదావరి జిల్లాల్లో పందెం కోళ్ల పెంపకం కూడా ఓ వ్యాపారం మరి.సంక్రాంతి వచ్చిందంటే పిండి వంటలు, అతిథి మర్యాదలే కాదు.. కోస్తా జిల్లాల్లో మరీ ముఖ్యంగా గోదావరి జిల్లాల్లో కోడి పందేలు పెద్దఎత్తున ఉంటాయి. కోడి పందేల కోసం ప్రత్యేకంగా స్టేడియంలు నిర్మిస్తారు. ఎల్‌సిడీ స్క్రీన్లపై కోడి పందేలను చూపిస్తారు. ఫ్లడ్ లైట్ వెలుతురులో రాత్రులు కూడా యథావిధిగా కొనసాగుతాయి. పోలీసులు అనుమతిచ్చినా ఇవ్వకున్నా కోడి పందేలు ఆగవు.కోడి పందేలకు సిద్ధమయ్యే కోళ్ల ధర కనీసం 20 వేల నుంచి ప్రారంభమై 2 లక్షల వరకూ ఉంటుంది. ఇది కేవలం కోడి పుంజు ఖరీదు మాత్రమే. పందెం కోళ్లలో చాలా రకాలుంటాయి. కాకి, సేతు, పర్ల, కొక్కిరాయి, డేగ, నెమలి, కౌజు, పూర, నల్లబొర ఇంకా ఇతర రకాలున్నాయి. జాతిని బట్టి రంగును బట్టి ధర ఉంటుంది. సంక్రాంతి 6–8 నెలల ముందు నుంచే వీటికి ప్రత్యేక శిక్షణ ఉంటుంది. తిండికే చాలా ఖర్చు పెడుతుంటారు. బాదం పప్పు, పిస్తా, అంజీర్, తేనె, మటన్ కీమా, విటమిన్ ట్యాబ్లెట్స్ ఇలా మెనూ పెద్దదే ఉంటుంది. డ్రై ఫ్రూట్స్ మూడు పూటలా పెడతారు. స్నానం గోరు వెచ్చని నీటితో చేయిస్తారు. చిన్న చిన్న కొలనులు ఏర్పాటు చేసి ఈత కొట్టిస్తూ ట్రైనింగ్ ఇస్తారు. ఆయుర్వేద వనమూలికలతో తయారైన ఆయిల్‌తో కోళ్లకు మసాజ్ చేస్తారు. కోళ్లు యాక్టివ్‌గా ఉండేందుకు ఈ ప్రక్రియ తోడ్పడుతుందంటారు. కేవలం రెండు ఉభయ గోదావరి జిల్లాల్లోనే సంక్రాంతికి 300–500 బరులు సిద్ధమౌతాయి. రాజమండ్రి, కాకినాడ, రాజానగరం, కాట్రేనికోన, అమలాపురం, రాజోలు, రావులపాలెం, సఖినేటిపల్లి, అంబాజీపేట, కొత్తపేట, మలికిపురం, నర్సాపురం, భీమవరం, పాలకొల్లు, వీరవాసరం, తణుకు, ఏలూరు, భీమడోలు ఇలా అన్ని ప్రాంతాల్లో భారీగా కోడి పందేలు కోట్ల రూపాయల టర్నోవర్‌తో జరుగుతుంటాయి. బరిని బట్టి 1 లక్ష నుంచి 25 లక్షల వరకూ ఒక్కొక్క కోడి పందెం జరుగుతుంది.

## ఆదిమూలం రివర్స్ అటాక్..

**హైదరాబాద్ పెన్ పవర్:** తిరుపతి జిల్లా సత్యవేడు పాలిటిక్స్ రోజుకో మలుపు తిరుగుతున్నాయి. రాసలీల వీడియోతో ఇరికిపోయిన సిట్టింగ్ ఎమ్మెల్యే ఆదిమూలంను టీడీపీ అధిష్టానం పక్కన పెట్టి, శంకర్ రెడ్డి అనే కొత్త నేతను ఇంచార్జ్‌గా నియమించడంతో రగడ మొదలైంది. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్నా.. తనకు సరైన ప్రోటోకాల్ దక్కడం లేదంటూ ఆదిమూలం గొడవ చేస్తున్నారు. తిరిగి తనకు పార్టీలో స్థానం దక్కదని డిసైడ్ అయిన ఆదిమూలం..ఇక తాడోపేడో తేల్చుకునేందుకు సిద్ధమయ్యారట. మరోవైపు పార్టీ ఇంచార్జ్ శంకర్ రెడ్డి కూడా తనదైన శైలిలో పావులు కదుపుతూ, నియోజకవర్గంపై పట్టు సాధించే ప్రయత్నం చేస్తున్నారట. టీడీపీ అంతర్గత కలహాలతో సత్యవేడు రాజకీయం రసవత్తరంగా మారింది.కోనేటి ఆదిమూలం. సీనియర్ మోస్ట్ పొలిటికల్ లీడర్. జడ్పీటీసీ నుంచి ఎమ్మెల్యే వరకు ఎదిగారు. మొన్నటి ఎన్నికల్లో లాస్ట్ మూమెంట్‌లో టీడీపీ టికెట్ దక్కించుకుని సత్యవేడు ఎమ్మెల్యేగా గెలిచారు. ఆ తర్వాత కొద్ది నెలలకే..రాసలీల వీడియో రూపంలో బ్యాడ్ లక్ ఆయన తలుపు తట్టింది. దీంతో సీఎం చంద్రబాబు ఆదిమూలంపై సస్పెన్షన్ వేటు వేశారు. పార్టీ నుంచి సస్పెండ్ చేసినప్పటి నుంచి ఆదిమూలం తిరిగి టీడీపీకి దగ్గరయ్యేందుకు రకరకాల యత్నాలు చేశారు. అయితే పార్టీ పెద్దలు మాత్రం ఆదిమూలంను పట్టించుకోలేదు.లేటెస్ట్‌గా శంకర్ రెడ్డిని టీడీపీ అధిష్టానం సత్యవేడు నియోజకవర్గ పార్టీ కోఆర్డినేటర్‌గా నియమించింది. గత కొన్నేళ్లుగా టీడీపీకి తెరవెనక సహాయ సహకారాలు అందిస్తున్న శంకర్ రెడ్డి ఇప్పుడు నేరుగా సీన్‌లోకి వచ్చారు. మరోవైపు తనకు పార్టీలోకి రీఎంట్రీ లేదని కన్ఫామ్ చేసుకున్న ఆదిమూలం..ఇక రివర్స్ అటాక్ స్టార్ట్ చేశారు. పార్టీ ఇంచార్జ్ శంకర్ రెడ్డిపై మాటల యుద్ధానికి దిగుతున్నారు. ఎస్సీ రిజర్వ్‌డ్ నియోజకవర్గమైన సత్యవేడులో శంకర్ రెడ్డికి ఏం పని అంటూ..విమర్శలు ఎక్కుపెడుతున్నారు ఎమ్మెల్యే. తాను దళితుడిని అయినందు వల్లే అధికారులు గౌరవం ఇవ్వడం లేదని, ప్రోటోకాల్ ఉల్లంఘన జరుగుతుందంటూ వాయిస్ రైజ్ చేస్తున్నారు. దీంతో నియోజకవర్గంలో టీడీపీ రెండు వర్గాలుగా విడిపోయింది. ఇటీవల జరిగిన పార్టీ సమావేశంలోనూ రెండు వర్గాలు గొడవ పడ్డాయి. ఈ వివాదం క్రమంగా ముదురుతోంది.నియోజకవర్గ ఇంచార్జ్‌గా వచ్చిన శంకర్ రెడ్డి కూడా తనదైన శైలిలో పావులు కదుపుతున్నారు. దూకుడుగా ముందుకు వెళ్తూ ఎమ్మెల్యే ఆదిమూలంకు అన్ని విధాలుగా చెక్ పెట్టి, ఆయనను ఒంటరి చేసే ప్రయత్నాలు మొదలుపెట్టారట. నియోజకవర్గమంతా కలియ తిరుగుతూ మండలాల వారీగా కొత్త టీమ్‌ను ఏర్పాటు చేసుకుంటున్నారు. ఆదిమూలంకు వ్యతిరేక వర్గాన్ని కూడగడుతున్నారు. అధిష్టానం ఫ్రీ హ్యాండ్ ఇవ్వడంతో సత్యవేడులో మళ్లీ పార్టీని గాడిన పెట్టే పనిలో ఉన్నారు.మరోవైపు నియోజకవర్గంలోని ఎస్సీ నాయకులంతా ఇటీవల తిరుపతిలో మీడియా సమావేశం ఏర్పాటు చేసి ఆదిమూలం వ్యవహారాన్ని ఎండగట్టడం సంచలనంగా మారింది. పార్టీ నిర్ణయమే తమకు శిరోధార్యమని, తమ నాయకుడు శంకర్ రెడ్డి మాత్రమే అని ఎస్సీ నాయకులు గట్టిగా తెగేసి చెబుతున్నారు. దళిత కార్డుతో శంకర్ రెడ్డిని ఇరుకున పెట్టాలని చూడటం తగదని ఎమ్మెల్యే ఆదిమూలంపై ఆయన సొంత సామాజికవర్గం బాణాలు ఎక్కుపెడుతోంది.వైసీపీలో ఉన్నప్పుడు కూడా ఆదిమూలం తమను ఇలానే ఇబ్బందులు పెట్టేవారని, టీడీపీలోకి వచ్చాక కూడా ఆయన వైఖరిలో మార్పు రాలేదని తెలుగు తమ్ముళ్లు ఎదురుదాడికి దిగారు. ఇలా సైకిల్ పార్టీలో సరికొత్త పొలిటికల్ గేమ్..సత్యవేడు పాలిటిక్స్‌లో చర్చనీయాంశంగా మారింది. రాబోయే రోజుల్లో ఆదిమూలం రియాక్షన్ ఎలా ఉంటుందో..టీడీపీ అధిష్టానం ఈ వ్యవహారానికి ఎలా చెక్ పెడుతుందో చూడాలి.

## సలసలగా మారుతున్న శింగనమల

**హైదరాబాద్ పెన్ పవర్:** శింగనమల నియోజకవర్గంలో టీడీపీ, వైసీపీలు పోటా పోటీగా కార్యక్రమాలను నిర్వహిస్తున్నాయి. ఎన్నికలకు ఇంకా మూడేళ్లు సమయం ఉండగానే శింగనమలలో ఎన్నికల హీట్ మొదలయిందని చెప్పాలి. ప్రస్తుత ఎమ్మెల్యే,మాజీ మంత్రి ఇద్దరూ చెరొక పార్టీ తరుపున కార్యక్రమాలను చేపట్టడం ఇప్పుడు చర్చనీయాంశమైంది. రాష్ట్రంలో అన్ని నియోజకవర్గాల్లో కంటే శింగనమలలో ఇప్పటికే పొలిటికల్ హీట్ పెరిగిందంటున్నారు. అనంతపురం జిల్లాలోని శింగనమల నియోజకవర్గం రిజర్వ్‌డ్ నియోజకవర్గం. వచ్చే ఎన్నికల నాటికి ఇది రిజర్వ్ డ్ నియోజకవర్గంగా ఉంటుందని చెప్పలేని పరిస్థితి. ఎందుకంటే నియోజకవర్గాల పునర్విభజన జరిగితే ఈ నియోజకవర్గం ఎలాగైనా మారే అవకాశముంది.అయితే శింగనమలలో గత ఎన్నికల్లో టీడీపీ తరుపున పోటీ చేసిన బండారు శ్రావణి విజయం సాధించారు. వైసీపీ అభ్యర్థి వీరాంజనేయులుపై గెలుపొందారు. గతంలో ఈ నియోజకవర్గం కాంగ్రెస్ కు కంచుకోట. ఆ తర్వాత వైసీపీకి అడ్డాగా మారింది. 2019 ఎన్నికల్లో వైసీపీ నుంచి గెలిచిన జొన్నలగడ్డ పద్మావతిని పక్కనపెట్టి జగన్ కొత్త ప్రయోగం చేశారు. ట్రక్కు డ్రైవర్ వీరాంజనేయులును పోటీకి దింపారు. రాష్ట్రమంతటా ప్రచారం చేసుకున్నారు. తాను ట్రక్కు డ్రైవర్ కు సీటు ఇచ్చనని, డబ్బులున్న వారికి ఇవ్వలేదని,సామాన్యులకు తమ పార్టీ పెద్దపీట వేస్తుందని పదే పదే చెప్పారు. కానీ శింగనమల ప్రజలు వైసీపీ అభ్యర్థిని ఆదరించలేదు. 2019 ఎన్నికల్లో పోటీ చేసి ఓడిపోయిన బండారు శ్రావణికే పట్టం కట్టారు.కానీ మాజీ మంత్రి, మాజీ పీసీసీ చీఫ్ సాకే శైలజానాథ్ వైసీపీలో చేరిన తర్వాత ఈ నియోజకవర్గంలో వైసీపీ మళ్లీ పుంజుకుంది. శైలజానాథ్ అక్కడే ఉండి ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారు. అరటి రైతులకు గిట్టుబాటు ధర లభించలేదని ఆయన కలెక్టరేట్ వద్ద ఆందోళనకు దిగారు. ఇక తాజాగా ఒక రైతు మరణించడంతో దానిపై కూడా వైసీపీ, టీడీపీ రాజకీయాలు చేశాయి. అరటి పంట వేసి నష్టపోయి రైతు చనిపోయాడని వైసీపీ నేతలు చెబుతుంటే, టీడీపీ నేతలు మాత్రం ఆర్థికంగా నష్టపోయి ఆత్మహత్య చేసుకున్నాడని చెబుతున్నారు. రైతు ఆత్మహత్య విషయంలోనూ వైసీపీ, టీడీపీలు రాజకీయంగా తమకు అనుకూలంగా మలచుకోవాలని ప్రయత్నించాయి. రాష్ట్రంలో లేని విధంగా శింగనమలలో రాజకీయ వేడి మూడేళ్ల ముందే ప్రారంభమైంది.

# భోగాపురం అలా... విజయవాడ ఇలా

**హైదరాబాద్ పెన్ పవర్:**
భోగాపురం గ్రీన్‌ఫీల్డ్ అంతర్జాతీయ విమానాశ్రయం 2026 జూన్‌కు మొదటి దశ పూర్తి చేసి విమానాలు రన్‌వేలో ల్యాండ్ చేసేందుకు సిద్ధమవుతుంటే, కృష్ణా జిల్లా గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయంలో కొత్త టెర్మినల్ నిర్మాణం మాత్రం ఏళ్లకేళ్లు సాగుతోంది. ఐదున్నరేళ్ల క్రితం రూ.470 కోట్ల బడ్జెట్‌తో ఇంటిగ్రేటెడ్ టెర్మినల్ భవనం పనులు మొదలయ్యాయి. 30 నెలల్లో పూర్తి చేస్తామని ప్రకటించారు. కానీ 68 నెలలు దాటినా ముగిసే పరిస్థితిలో లేదు. భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రాజెక్ట్ ను %+వీ=% గ్రూప్ నిర్మిస్తోంది. రూ.4,590 కోట్లతో వేగంగా పనులు పూర్తి చేస్తున్నారు. ఇప్పటికే 90 శాతానికిపై పనులు పూర్తి అయ్యాయి. వచ్చే నెలలో విమానాల ట్రయల్ రన్స్ ప్రారంభమయ్యే అవకాశం ఉంది. 2,800 ఎకరాల్లో 1,000 మెట్రిక్ టన్నుల సామర్థ్యం, అంతర్జాతీయ సర్వీసులు, కార్గో హబ్‌గా మారేందుకు సిద్ధమవుతున్న ఈ ప్రాజెక్ట్, ఉత్తరాంధ్ర కు మైలురాయిగా మారనుంది. గన్నవరం విమానాశ్రయం టెర్మినల్ మాత్రం ఆలస్యంగా జరుగుతోంది. 2019లో మొదలైన టెర్మినల్ నిర్మాణం, లోపలి సిమెంట్ స్ట్రక్చర్ పూర్తయినా, వెలుపలి స్టీల్ ఫ్రేములు, గ్లాస్ ఫాసాడ్ పనులు మాత్రం సాగుతున్నాయి. తాజా అంచనాల ప్రకారం, మరో ఆరు నెలలు పట్టే అవకాశం ఉంది. అంటే 2025 జూన్ లక్ష్యం





కూడా దాటిపోతుంది. ఈ జాప్యం వల్ల రన్‌వే విస్తరణ చేసినా నిరుపయోగంగా పడిపోయింది. ఢిల్లీ, ముంబైకి మాత్రమే బోయింగ్ సర్వీసులు పరిమితమయ్యాయి. అంతర్జాతీయ ఫ్లైట్లు, పెద్ద ఎయిర్‌లైన్స్ సర్వీసులు ఆలస్యమవుతున్నాయి. విజయవాడ%–%హైదరాబాద్ రూట్‌లో ట్రాఫిక్ పెరిగినా దానికి తగ్గట్లుగా చర్యలు తీసుకోలేకపోతున్నారు. కేంద్ర ఏవియేషన్ మంత్రి కి రామ్మోహన్‌నాయుడు స్వయంగా రెండుసార్లు విజయవాడకు వచ్చి పరిశీలించారు. పనులు ఆలస్యంగా చేస్తున్న కాంట్రాక్టర్ ను హెచ్చరించారు. ఏడాదిన్నరలో కొత్త గడువులు పెట్టారు, 2025 జూన్ డెడ్‌లైన్‌లు జారీ చేశారు. కానీ పనులు మాత్రం ఊపందుకోవడం లేదు. నిర్లక్ష్యం ఎందుకన్న విమర్శలు ప్రజల నుంచి వస్తున్నాయి.

# సాగర తీరంలో రియల్ బూమ్

**హైదరాబాద్ పెన్ పవర్:**
సాగరతీరం విశాఖపట్నం అభివృద్ధి మీద ఏపీ ప్రభుత్వం స్పెషల్ ఫోకస్ పెట్టింది. దీంతో విశాఖలో పెట్టుబడులు పెట్టేందుకు అనేక సంస్థలు ముందుకు వస్తున్నాయి. దీంతో విశాఖలో రియల్ ఎస్టేట్ రంగం పుంజుకుంటోంది. అయితే నిర్మాణ రంగాన్ని సిబ్బంది కొరత వేధిస్తోందని బిల్డర్లు చెప్తున్నారు. మౌలిక వసతుల ప్రాజెక్టులలో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన సిబ్బంది సరైనంతగా లేకపోవటంతో అమల్లో జాప్యం జరుగుతోందని చెప్తున్నారు. దీంతో ఖర్చులు పెరుగుతున్నాయని వెల్లడిస్తున్నారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం విశాఖపట్నం అభివృద్ధి మీద ప్రత్యేక దృష్టి సారించింది. సాగర తీరం విశాఖను ఏపీ ఆర్థిక రాజధానిగా తీర్చిదిద్దే ప్రయత్నం చేస్తోంది. ఈ క్రమంలోనే విశాఖపట్నానికి జాతీయ, అంతర్జాతీయ సంస్థలు తరలి వస్తున్నాయి. గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్ వంటి ఐటీ సంస్థలు కూడా విశాఖలో పెట్టుబడులు పెడుతున్నాయి. దీంతో విశాఖపట్నం సహా ఆ చుట్టుపక్కల ప్రాంతాల్లో రియల్ ఎస్టేట్ రంగం క్రమంగా పుంజుకుంటోంది. దీనికి తగినట్లుగానే నిర్మాణ రంగం కూడా పుంజుకుంది. అయితే విశాఖలో నిర్మాణ రంగాన్ని ఓ సమస్య ఇబ్బంది పెడుతోందని నిర్మాణ రంగంలోని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.విశాఖపట్నంలో ప్రభుత్వ, ప్రైవేట్ రంగాలలో నిర్మాణ కార్యకలాపాలు పెరుగుతున్నాయి, అయితే నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా విశాఖపట్నం నగర వృద్ధి మందగిస్తోందని బిల్డర్లు అభిప్రాయపడుతున్నారు. స్మార్ట్–సిటీ అప్‌గ్రేడ్‌లు, విమానాశ్రయ విస్తరణ, గృహనిర్మాణ ప్రాజెక్టులలో పురోగతి ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత కారణంగా వీటి అమలు ఆలస్యం అవుతోందని అంటున్నారు. ఫలితంగా ఖర్చులను పెంచుతోందని కాంట్రాక్టర్లు అభిప్రాయపడుతున్నారు.



అనుభవజ్ఞులైన మేసన్‌లు, ఎలక్ట్రీషియన్లు, ఫినిషింగ్ కార్మికులు దొరకడం లేదని చెప్తున్నారు. దీంతో ప్రాజెక్టుల నిర్మాణం ఆలస్యమవుతోందని.. ఫలితంగా ఖర్చులు పెరగడమే కాకుండా, చిన్న, మధ్య తరహా సంస్థలు తీవ్రంగా దెబ్బతింటున్నాయని చెప్తున్నారు.మరోవైపు విశాఖపట్నం నగరంలో మరిన్ని పనులు చేపట్టడానికి బిల్డర్లు సిద్ధంగా ఉన్నప్పటికీ.. నైపుణ్యం కలిగిన కార్మికుల కొరత వేధిస్తోందని క్రెడాయ్ అధికారులు చెప్తున్నారు. విశాఖపట్నం దాని మౌలిక సదుపాయాల లక్ష్యాలను చేరుకోవాలంటే బలమైన, నమ్మదగిన శ్రామిక శక్తి అవసరమని వెల్లడిస్తున్నారు. సిబ్బందిలో పనితనాన్ని మెరుగుపరచడానికి , బిల్డర్లలో విశ్వాసాన్ని పెంపొందించడానికి క్రెడాయ్ నైపుణ్య అభివృద్ధి కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోందన్నారు.మరోవైపు నైపుణ్యం కలిగిన సిబ్బంది కొరత కారణంగా విశాఖపట్నంలో ఇప్పటికే మున్సిపల్ ప్రాజెక్టుల నిర్మాణాలు మందగించాయి. ముఖ్యంగా రోడ్డు పనులు, పబ్లిక్ హాస్టళ్ల వంటి మునిసిపల్ ప్రాజెక్టులను నెమ్మదించాయని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇలాగే ఆలస్యమయ్యే కొద్దీ ఇళ్లు కొనుగోలు చేసే వారిలో విశ్వాసం తగ్గుతుందని రియల్ ఎస్టేట్ డెవలపర్లు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో నైపుణ్యం కలిగిన సిబ్బంది కోసం.. స్కిల్–అప్ అప్రెంటిస్‌షిప్‌లు, కాంట్రాక్టర్–ఇన్‌స్టిట్యూట్ లింకేజీలు, ప్రోత్సాహకాలు వంటివి అమలు చేయాలని నిపుణులు సూచిస్తున్నారు.

# మంది ఎమ్మెల్యేలు మారలేదు..

**హైదరాబాద్ పెన్ పవర్:**
ఎమ్మెల్యేల పనితీరుపై సీఎం నారా చంద్రబాబు నాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. వన్ టూ వన్ భేటీల తర్వాత ఎమ్మెల్యే పనితీరు మెరుగైందని చంద్రబాబు అన్నారు. 37 మంది శాసనసభ్యులు మినహా మిగతా అందరి పనితీరు మెరుగుపడిందని.. ఓ 37 మంది ఎమ్మెల్యేల పనితీరు ఇంకా మెరుగుపడాల్సి ఉందన్నారు. ప్రతి ఎమ్మెల్యే పనితీరుపైనా సర్వే నివేదికలు తెప్పించుకుంటున్నానన్న చంద్రబాబు.. పనితీరు మెరుగుపరుచుకోవాలని సూచించారు. శనివారం రోజున టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో టీడీపీ నేతలతో చంద్రబాబు భేటీ అయ్యారు. తాజా రాజకీయ పరిణామాలపై చర్చించారు. బీజేపీ కోసం ఆర్ఎస్ఎస్ ఎలా నిస్వార్థంగా పనిచేస్తోందో.. అదే తరహాలో ఓ సిద్ధాంతం ప్రకారం పార్టీ క్యాడర్‌ను సంసిద్ధం చేసుకోవాలని నేతలకు సూచించారు. వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి తీరుపైనా చంద్రబాబు చర్చించారు. వైఎస్ జగన్ అర్థం పర్థం లేకుండా మాట్లాడే మాటలు పట్టించుకోవద్దని సూచించారు. విజ్ఞత కోల్పోయి మాట్లాడుతున్న మాటలకు విలువ లేదన్న చంద్రబాబు.. ప్రజలే వారికి బుద్ధి చెబుతారని అన్నారు. మీడియాతో చిట్ చాట్ సందర్భంగా సీఎం చంద్రబాబు తిరుమల పరకామణి కేసుపై కీలక వ్యాఖ్యలు చేశారు. పరకామణిలో రూ.70వేల చోరీ చేసి.. రూ.14కోట్ల ఆస్తి రాసిచ్చేందుకు సిద్ధమయ్యారంటే ఎంత సంపాదించి ఉండొచ్చని చంద్రబాబు ప్రశ్నించారు. పరకామణి కేసులో వైఎస్ జగన్ శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా మాట్లాడారని చంద్రబాబు విమర్శించారు, వైఎస్ జగన్‌కు దేవుడు అన్నా, భక్తుల మనోభావాలు అన్నా పట్టింపులేదని.. దొంగతనాన్ని కూడా తప్పు కాదనే వాళ్లను ఏమనాలని చంద్రబాబు ప్రశ్నించారు. నేరస్తుల్ని వెనకేసుకొస్తూ సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని మండిపడ్డారు. తిరుమల శ్రీవారి భక్తులు, ప్రజలు అన్ని విషయాలను గమనిస్తున్నారని చంద్రబాబు అన్నారు.మరోవైపు ఏపీలో లేడీ డాన్ల వ్యవహారం చర్చనీయాంశమవుతున్న వేళ చంద్రబాబు కీలక వ్యాఖ్యలు చేశారు. నెల్లూరులో అరుణ, అరవ కామాక్షి వ్యవహారం చర్చనీయాంశమైన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో లేడీ డాన్ల విషయంపై చంద్రబాబు మీడియాతో చిట్ చాట్ సందర్భంగా స్పందించారు. వైసీపీ హయాంలో నెల్లూరులో మాఫియా చాపకింద నీరులా విస్తరించిందని ఆరోపించారు. లేడీ డాన్లు తయారు కావటం ఆశ్చర్యమేసిందన్న చంద్రబాబు..నేరాలకు పాల్పడే వారి తోకలు కట్ చేస్తామని హెచ్చరించారు.అమరావతిలో సమస్యలు పరిష్కారమై ప్రశాంతంగా ఉంటే.. కొంతమంది తట్టుకోలేకపోతున్నారన్న చంద్రబాబు... రాజకీయం చేసే ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఇక టీడీపీ హయాంలో హైదరాబాద్ అభివృద్ధి చెందిందన్న వాస్తవాన్ని తెలంగాణలో అధికారంలో ఉన్న పార్టీలు కూడా గుర్తిస్తున్నాయన్న చంద్రబాబు.. పరోక్షంగా కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్పందించారు.

**ఏపీలో జోనల్ వ్యవస్థ**

ఏపీ సమగ్రాభివృద్ధి కోసం ప్రత్యేకంగా జోన్ వ్యవస్థను తీసుకొస్తామని చెబుతున్నారు. బాబు నో మూడు జోన్లు అన్న మాట రావడంపై ఆసక్తికర చర్చ జరుగుతోంది. గతంలో వైసీపీ తెచ్చిన మూడు రాజధానుల ఫార్ములాకు కౌంటర్‌గానే జోన్ స్లోగన్ అందుకున్నారన్న టాక్ వినిపిస్తోంది.మళ్లీ ఫ్యూచర్‌లో కూడా ఆర్థిక, న్యాయ, పరిపాలనా రాజధాని అని లేనిపోని రచ్చ లేకుండా..డెవలప్‌మెంట్ మోడల్‌తో జోన్ సిస్టమ్‌కు ప్రపోజల్ రెడీ చేస్తున్నారట. అభివృద్ధి కోసమే జోన్ వ్యవస్థ అని బాబు చెప్తున్నప్పటికీ..వైసీపీని పూర్తిగా కార్నర్ చేయడానికే అన్న చర్చ అయితే జరుగుతోంది. అయితే మూడు ప్రాంతాలను మూడు జోన్లుగా చేసి..స్పెషల్ బోర్డు..స్పెషల్ ఆఫీసర్లను కూడా పెట్టేందుకు అంతా సిద్ధమవుతోందట. అభివృద్ధి పనులు, పెట్టుబడులు, ప్రాజెక్టులపై ఎప్పటికప్పుడు ఫాలో అప్ చేస్తూ.. ప్రభుత్వం తీసుకున్న ప్రతి నిర్ణయం ఇంప్లిమెంట్ అయ్యేలా మాస్టర్ ప్లాన్ రెడీ చేస్తున్నారట. విశాఖ, అమరావతి, రాయలసీమను ఆర్థిక జోన్లుగా డివైడ్ చేసి..ప్రతీ జోన్‌కు మూడు కమిటీలు ఉండేలా ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు చెబుతున్నారు. విశాఖ జోన్‌లోకి ఉత్తరాంధ్రలోని 9 జిల్లాలు..అమరావతి జోన్‌లోకి 8 జిల్లాలు, రాయలసీమ జోన్‌లోకి 9 జిల్లాలు రాబోతున్నాయి. రాయలసీమ జోన్‌కు తిరుపతి కేంద్రంగా ఉండబోతోంది. మూడు ఎకనామిక్ జోన్లకు కలిపి సీఎం చంద్రబాబు అధ్యక్షతన ఓ స్టీరింగ్ కమిటీ కూడా ఉండేలా వ్యూహరచన చేస్తున్నారట.అభివృద్ధి ఏ ఒక్క ప్రాంతానికో పరిమితం కాకూడదనేదే తమ ఆలోచన అంటున్నారు చంద్రబాబు. రాష్ట్రంలో మూడు ప్రాంతాలను సమానంగా అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రకటించారు. రీజనల్ బోర్డులతో అభివృద్ధి అన్ స్టాపబుల్‌గా కొనసాగుతుందని అంచనా వేస్తున్నారు. ఏపీలో గతంలో ఉన్న 13 జోన్ల వ్యవస్థను మార్చి, మూడు ప్రధాన జోన్లుగా చేయాలనే ప్రతిపాదన చర్చలో ఉంది. 2024 ఎన్నికల్లో టీడీపీ మ్యానిఫెస్టోలో ఈ అంశాన్ని ప్రస్తావించారుఇప్పుడు అమల్లోకి తెచ్చే ప్లాన్ చేస్తున్నారు. ఉత్తరాంధ్ర జోన్‌లో పోర్టులు, టూరిజం, ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్‌పై ఫోకస్ చేయనున్నారట. కోస్తా జోన్‌లో రాజధాని అమరావతి అభివృద్ధి, అగ్రికల్చర్, %ు% హబ్‌లు వంటి అంశాలు కీలకంగా కానున్నాయి. రాయలసీమ జోన్‌లో మ్యానుఫ్యాక్చరింగ్ సెక్టార్‌తో పాటు ప్రాజెక్టులు, ఇన్వెస్ట్‌మెంట్లను అట్రాక్ట్ చేసే వ్యూహం ఉందట. ప్రతి జోన్‌కు సెపరేట్ బడ్జెట్, మానిటరింగ్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తామంటోంది సర్కార్.పబ్లిక్ అటెన్షన్ గ్రాబ్ చేసేలా రీజనల్ బోర్డులపై టైమ్ చూసి లీకులు ఇచ్చారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఫార్ములా ఎలాగూ సక్సెస్ కాలేదు. కానీ కూటమి ప్రభుత్వం అమరావతి కేంద్రంగానే అభివృద్ధి చేస్తోందన్న విమర్శ ఉంది. అందుకే చంద్రబాబు రీజనల్ బోర్డుల ఏర్పాటుకు ప్లాన్ చేశారని అంటున్నారు. వైసీపీ మూడు రాజధానుల ఎజెండాకు కౌంటర్‌గా..జోన్ నినాదం ఎత్తుకున్నారని చెప్పుకుంటున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక అమరావతిలో డెవలప్‌మెంట్‌ను స్పీడప్ చేశారు.రాజధాని పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలనే ఆలోచనలో ఉన్నారు. అయితే అమరావతి రాజధాని అభివృద్ధి చేస్తూనే ఏపీలో మూడు ప్రాంతాల ఈక్వల్‌గా డెవలప్ చేయాలన్న స్టాండ్‌తో బాబు ముందుకు రావడం హాట్ టాపిక్ అవుతోంది.ఏపీలో అమరావతిని మాత్రమే అభివృద్ధి చేసి మిగిలిన ప్రాంతాలను నిర్లక్ష్యం చేస్తున్నారని వైసీపీ విమర్శలు చేయకుండా..అపోజిషన్‌కు అసలు చాన్సే ఇవ్వొద్దన్న ఆలోచనతో బాబు ఉన్నారట. అన్ని ప్రాంతాల్లో అభివృద్ధి..పెట్టుబడులు..ఒక్క మాటలో చెప్పాలంటే అభివృద్ధి వికేంద్రీకరణ అన్నట్లుగా రీజనల్ బోర్డులను తెస్తున్నారట. బాబు చెబుతున్న మూడు జోన్ల నినాదం ఏపీ రూపురేఖలను మారుస్తుందా లేదా అనేది వేచి చూడాలి.

# టీమిండియాకు జరిమానా విధించిన ఐసీసీ

- దక్షిణాఫ్రికాతో రెండో వన్డేలో స్లో ఓవర్‌రేట్
- భారత జట్టుకు మ్యాచ్ ఫీజులో 10 శాతం జరిమానా
- మూడో వన్డేలో గెలిచి 2-1తో సిరీస్ కైవసం చేసుకున్న భారత్
- స్వదేశంలో టీమిండియాకు ఇది వరుసగా 10వ వన్డే సిరీస్ విజయం



**హైదరాబాద్ పెన్ పవర్:** ఇటీవల దక్షిణాఫ్రికాతో జరిగిన రెండో వన్డేలో స్లో ఓవర్‌రేట్ కారణంగా భారత క్రికెట్ జట్టుకు జరిమా నా పడింది. ఆటగాళ్ల మ్యాచ్ ఫీజులో 10 శాతం కోత విధిస్తున్నట్లు అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) సోమవారం ఒక ప్రకటనలో తెలిపింది. రాయ్‌పూర్‌లో జరిగిన ఆ మ్యాచ్‌లో విరాట్ కోహ్లీ (102), రుతురాజ్ గైక్వాడ్ (105) సెంచరీలతో చెలరేగినప్పటికీ, దక్షిణాఫ్రికా 4 వికెట్ల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే.ఐసీసీ ప్రవర్తనా నియమావళిలోని ఆర్టికల్ 2.22 ప్రకారం, నిర్ణీత సమయంలో వేయాల్సిన ఓవర్ల కంటే తక్కువ వేస్తే, ప్రతి ఓవర్‌కు 5 శాతం జరిమానా విధిస్తారు. కేఎల్ రాహుల్ నేతృత్వంలోని భారత జట్టు రెండు ఓవర్లు తక్కువగా వేసినట్లు ఐసీసీ మ్యాచ్ రిఫరీ రిచీ రిచర్డ్సన్ నిర్ధారించారు. కెప్టెన్ రాహుల్ తన తప్పిదాన్ని అంగీకరించి, ప్రతిపాదించిన జరిమానాకు సమ్మతించడంతో తదుపరి విచారణ అవసరం రాలేదు.ఇక విశాఖపట్నంలో జరిగిన మూ డోదైన చివరి వన్డేలో భారత్ అద్భుత ప్రదర్శనతో సిరీస్‌ను కైవసం చేసుకుంది. యువ ఓపెనర్ యశస్వి జైస్వాల్ (116 నాటౌట్) తన తొలి వన్డే శతకాన్ని నమోదు చేయగా, కెప్టెన్ రోహిత్ శర్మ (75), విరాట్ కోహ్లీ (65 నాటౌట్) అర్ధ సెంచరీలతో రాణించారు.

దీంతో 271 పరుగుల లక్ష్యాన్ని భారత్ కేవలం ఒక వికెట్ కోల్పోయి 39.5 ఓవర్లలోనే ఛేదించింది. అంతకుముందు కుల్దీప్ యాదవ్, ప్రసిద్ధ్ కృష్ణ చెరో నాలుగు వికెట్లతో సత్తా చాటడంతో దక్షిణాఫ్రికా 270 పరుగులకు ఆలౌటైంది.ఈ విజయంతో మూడు వన్డేల సిరీస్‌ను భారత్ 2-1 తేడాతో సొంతం చేసుకుంది. టెస్టు సిరీస్‌లో 0-2తో ఓటమి తర్వాత ఈ గెలుపు జట్టుకు ఊరటనిచ్చింది. అంతేకాకుండా, స్వదేశంలో భారత్‌కు ఇది వరుసగా 10వ వన్డే సిరీస్ విజయం కావడం విశేషం.

# సౌతాఫ్రికాతో తొలి టీ20: అర్షదీప్, హర్షిత్ ఔట్.. టీమిండియా ప్లేయింగ్ 11 ఇదే!



**హైదరాబాద్ పెన్ పవర్:** సౌతాఫ్రికాతో వన్డే సిరీస్ తర్వాత 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ కోసం టీమిండియా సిద్ధమవుతోంది. ఐదు మ్యాచ్ ల టీ20 సిరీస్ లో భాగంగా తొలి టీ20 మంగళవారం (డిసెంబర్ 9) జరగనుంది. కటక్ వేదికగా బారబత్ స్టేడియంలో తొలి టీ20 మ్యాచ్ కు ఆతిథ్యమివ్వనుంది. సూర్యకుమార్ యాదవ్ కెప్టెన్సీలో టీ20 వరల్డ్ కప్ ముందు ఇండియా ఆడుతున్న ఈ సిరీస్ సన్నాహకంగా ఉపయోగపడనుంది. ఆసియా కప్ తో పాటు ఆస్ట్రేలియాతో టీ20 సిరీస్ గెలుచుకొని టీమిండియా కాన్ఫిడెంట్ గా బరిలోకి దిగుతోంది. మరోవైపు సౌతాఫ్రికా టీమిండియాకు సొంతగడ్డపై షాక్ ఇవ్వాలని చూస్తోంది. తొలి టీ20కు టీమిండియా ప్లేయింగ్ 11 ఎలా ఉండబోతుందో ఇప్పుడు చూద్దాం.. ఈ సిరీస్ లో అభిషేక్ శర్మ, శుభమాన్ గిల్ ఓపెనర్లుగా బరిలోకి దిగడం దాదాపుగా ఖాయమైంది. అభిషేక్ శర్మ ఓపెనింగ్ స్థానానికి ఎలాంటి ఢోకా లేదు. అతను బౌలింగ్ కూడా చేయగలడు కాబట్టి తుది జట్టులో ఖచ్చితంగా ఉంటాడు. వైస్ కెప్టెన్, ఓపెనర్ కావడంతో అభిషేక్ తో గిల్ ఇన్నింగ్స్ ఆరంభించనున్నాడు. కెప్టెన్ సూర్య కుమార్ యాదవ్ మూడో స్థానంలో బ్యాటింగ్ చేస్తాడు. నాలుగు, ఐదు స్థానాల్లో వరుసగా తిలక్ వర్మ, సంజు శాంసన్ ఆడతారు. ఆస్ట్రేలియాతో సిరీస్ లో ఆడిన జితేష్ బెంచ్ కే పరిమితం కావచ్చు. శివమ్ దూబే, హార్దిక్ పాండ్య ఆల్ రౌండర్లతో సత్తా చాటడానికి సిద్ధంగా ఉన్నారు. స్పిన్ ఆల్ రౌండర్ గా అక్షర్ పటేల్ లేదా సుందర్ లలో ఒకరికి ఛాన్స్ దక్కనుంది.

అక్షర్ పైనే జట్టు యాజమాన్యం ఎక్కువగా మొగ్గు చూపించవచ్చు. ఇద్దరు మిస్టరీ స్పిన్నర్లు వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్ తుది జట్టులో ఉంటారు. జస్ప్రీత్ బుమ్రా ఒక్కడే ఫాస్ట్ బౌలర్ గా కొనసాగే అవకాశాలున్నాయి. అర్షదీప్ సింగ్, హర్షిత్ రానాలకు నిరాశ తప్పకపోవచ్చు. ఐదు టీ20 మ్యాచ్ లు రాత్రి 7:00 గంటలకు ప్రారంభమవుతాయి. టాస్ 6:30 గంటలకు వేస్తారు. లైవ్ టెలికాస్ట్ ను స్టార్ స్పోర్ట్స్ నెట్ వర్క్.. లైవ్ స్ట్రీమింగ్ జియో హాట్ స్టార్ యాప్, వెబ్‌సైట్ లో చూడొచ్చు.

**సౌతాఫ్రికాతో 5 మ్యాచ్ ల టీ20 సిరీస్ కు ఇండియా ప్లేయింగ్ 11 (అంచనా)**

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభ్‌మన్ గిల్ (వైస్ కెప్టెన్)లి, అభిషేక్ శర్మ, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, సంజు శాంసన్ (వికెట్-కీపర్), జస్ప్రీత్ బుమ్రా, వరుణ్ చక్రవర్తి, కుల్దీప్ యాదవ్

# నిప్పులు చెరిగే బంతులు.. 9 పరుగులకే 6 వికెట్లు: గుజరాత్ టైటాన్స్ పేసర్ ఆల్‌టైమ్ బెస్ట్ స్పెల్



**హైదరాబాద్ పెన్ పవర్:** సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో ఆల్ టైమ్ రికార్డ్ ఒకటి చోటు చేసుకుంది. మధ్య ప్రదేశ్ ఫాస్ట్ బౌలర్ అర్షద్ ఖాన్ తన బౌలింగ్ తో నిప్పులు చెరిగి చరిత్ర సృష్టించాడు. టీ20 క్రికెట్ లో ఏకంగా 6 వికెట్లు పడగొట్టి ఔరా అనిపించాడు. సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీలో భాగంగా శనివారం (డిసెంబర్ 6) చండీఘర్, మధ్య ప్రదేశ్ మధ్య మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో మధ్యప్రదేశ్ ఫాస్ట్ బౌలర్ అర్షద్ ఖాన్ తన నాలుగు ఓవర్ల స్పెల్ లో కేవలం 9 పరుగులే ఇచ్చి 6 వికెట్లు పడగొట్టాడు. ఈ టోర్నీ చరిత్రలో ఇదే ఆల్ టైమ్ బెస్ట్ స్పెల్ కావడం విశేషం. హైదరాబాద్ ఫాస్ట్ బౌలర్ రవితేజ (13 పరుగులకు 6 వికెట్లు).. గుజరాత్‌కు పేసర్ అర్జాన్ నాగ్‌వాస్వాల్లా (13 పరుగులకు 6 వికెట్లు) నెలకొల్పిన ఉమ్మడి రికార్డును అర్షద్ బ్రేక్ చేశాడు.

ఈ మ్యాచ్ లో మొదట చండీఘర్ బ్యాటింగ్ చేసింది. ఇన్నింగ్స్ ప్రారంభంలోనే ఓపెనర్ అర్జున్ ఆజాద్ ను క్లీన్ బౌల్డ్ చేసిన అర్షద్.. శివం భాంబ్రీని ఎల్బీడబ్ల్యూ రూపంలో పెవిలియన్ కు పంపాడు. వీరిద్దరూ పరుగుల ఖాతా తెరవకుండానే ఔటయ్యారు. ఇదే ఊపులో నిఖిల్ ఠాకూర్ ను కూడా ఔట్ చేసి మూడో వికెట్ తేన ఖాతాలో వేసుకున్నాడు. అర్షద్ బౌలింగ్ తో 16 పరుగులకే మూడు కీలక వికెట్లు కోల్పోయి చండీఘర్ కష్టాల్లో పడింది. చివర్లో సన్యామ్ సైని, గౌరవ్ పూరి, నిఖిల్ శర్మ వికెట్లు పడగొట్టి ప్రత్యర్థి జట్టును స్వల్ప స్కోర్ కే పరిమితం చేశాడు. చండీఘర్ కోల్పోయిన 8 వికెట్లలో 6 అర్షద్ ఖాన్ తీసుకోవడం విశేషం.


26 ఏళ్ళ అర్షద్ ఖాన్ ప్రస్తుతం ఐపీఎల్ లో గుజరాత్ టైటాన్స్ తరపున ఆడుతున్నాడు. ఐపీఎల్ 2026 మినీ ఆక్షన్ కు ముందు ఈ యువ పేసర్ ను గుజరాత్ టైటాన్స్ రిటైన్ చేసుకుంది. అంతకముందు ఈ మధ్యప్రదేశ్ పేసర్ ఐపీఎల్ లో ముంబై ఇండియన్స్, లక్నో సూపర్ జెయింట్స్ ప్రాతినిధ్యం వహించాడు. ఈ మ్యాచ్ విషయానికి వస్తే చండీఘర్ పై మధ్యప్రదేశ్ 7 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. మొదట బ్యాటింగ్ చేసిన చండీఘర్ నిర్ణీత 20 ఓవర్లలో 8 వికెట్ల నష్టానికి 134 పరుగులు చేసింది. లక్ష్య ఛేదనలో మధ్యప్రదేశ్ 14 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసి విజయం సాధించింది.

# తెలుగు రైట్స్ మొత్తం హీరోకి ఇచ్చేస్తే నిర్మాతలకేంటి లాభం?

ప్రభాస్ 'స్పిరిట్' సినిమాకు పారితోషికం తీసుకోకుండా, తెలుగు రైట్స్ తీసుకుంటున్నారని వార్తలు రాగానే అందరూ హీరో వైపు నుంచే ఆలోచించారు. ప్రభాస్ కు 200 కోట్లు వస్తాయని, జాక్ పాట్ కొట్టారని లెక్కలు వేశారు. కానీ నాణేనికి మరో వైపు చూస్తే.. అసలు నిర్మాతలు టీ సిరీస్, సందీప్ వంగా హోమ్ బ్యానర్ భద్రకాళి పిక్చర్స్ ఇంత పెద్ద మార్కెట్ ను ఎందుకు వదులుకున్నారు? తెలుగులో ప్రభాస్ కున్న క్రేజ్ తెలిసి కూడా ఆ రైట్స్ ను ఎందుకు ఇచ్చేశారు అనే సందేహం రాకుండా ఉండదు. కానీ దీని వెనుక నిర్మాతల మాస్టర్ ప్లాన్ చాలా గట్టిగానే ఉందనిపిస్తోంది.మొదటి విషయం, 'భారం తగ్గించుకోవడం'. ప్రభాస్ లాంటి పాన్ ఇండియా స్టార్ కు రెమ్యూనరేషన్ ఇవ్వాలంటే కనీసం రూ. 150 కోట్లు చేతిలో ఉండాలి. షూటింగ్ మొదలుకాకముందే ఇంత పెద్ద మొత్తాన్ని అడ్వాన్స్ గా ఇవ్వడం లేదా వడ్డీలకు తెచ్చి ఇవ్వడం అనేది సినిమా బడ్జెట్ ను విపరీతంగా పెంచేస్తుంది. అదే రైట్స్ ఇస్తే, నిర్మాత జేబులోంచి ఒక్క రూపాయి కూడా బయటకు వెళ్లదు. ఆ డబ్బును సినిమా క్వాలిటీ మీద, మేకింగ్ మీద ఖర్చు పెట్టొచ్చు. ఆర్థిక ఒత్తిడి లేకుండా సినిమా తీయొచ్చు. ఇక రెండోది.. 'హిందీ మార్కెట్'. ఈ సినిమాను నిర్మిస్తోంది బాలీవుడ్ బిగ్ ప్రొడక్షన్ టీ సిరీస్. సందీప్ రెడ్డి వంగాకు 'యానిమల్' తర్వాత హిందీలో ఎలాంటి మార్కెట్ ఉందో తెలిసిందే. ప్రభాస్ కు అక్కడ ఎలాగూ పట్టుంది. కాబట్టి



త్రిధా చౌదరి ఫ్యాషన్‌ని చాలా శ్రమ లేకుండా చేస్తుంది



హిందీ థియేట్రికల్ రైట్స్ ద్వారానే నిర్మాతలకు వందల కోట్లు వస్తాయి. కేవలం నార్త్ ఇండియా నుంచే బడ్జెట్ లో సగభాగం రికవరీ అయ్యే ఛాన్స్ ఉంది. దీనికి తోడు తమిళ, మలయాళ, కన్నడ రైట్స్ అదనం.మూడోది.. అసలైన బంగారు గని 'నాన్ థియేట్రికల్ రైట్స్'. ఈ రోజుల్లో ఒక పెద్ద సినిమాకు ఓటీటీ, శాటిలైట్, ఆడియో రైట్స్ రూపంలోనే సగం పెట్టుబడి వచ్చేస్తోంది. 'స్పిరిట్' లాంటి క్రేజీ ప్రాజెక్ట్ కు నెట్ ఫ్లిక్స్ లేదా అమెజాన్ వాళ్లు కళ్లు చెదిరే ఆఫర్ ఇస్తారు. ఆడియో కంపెనీ టీ సిరీస్ దే కాబట్టి మ్యూజిక్ రైట్స్ ద్వారా వచ్చే లాభం మొత్తం వారికే సొంతం. ఈ లెక్కన చూస్తే, సినిమా రిలీజ్ కాకముందే నిర్మాతలు "టేబుల్ ప్రాఫిట్" జోన్ లో ఉంటారు.

నాలుగోది.. 'రిస్క్ షేరింగ్'. ఒకవేళ నిర్మాతలే 150 కోట్లు ఇచ్చి, సినిమాను సొంతంగా రిలీజ్ చేస్తే.. ఏదైనా తేడా జరిగితే నష్టం మొత్తం వారిదే. కానీ ఇలా రైట్స్ ఇవ్వడం వల్ల, తెలుగు మార్కెట్ బాధ్యత మొత్తం ప్రభాస్ భుజాల మీదకు వెళుంది. లోకల్ గా ప్రమోషన్స్, డిస్ట్రిబ్యూషన్ వ్యవహారాలన్నీ ప్రభాస్ టీమ్ చూసుకుంటుంది. దీనివల్ల నిర్మాతలకు పనిభారం, రిస్క్ రెండూ తగ్గుతాయి. ఫైనల్ గా.. ఇది నిర్మాతలకు నష్టం వచ్చే బేరం అస్సలు కాదు. తెలుగు మార్కెట్ ను ప్రభాస్ కు వదిలేసి, మిగతా మార్కెట్ మొత్తాన్ని తమ గుప్పిట్లో పెట్టుకున్నారు. పైసా పెట్టుబడి లేకుండా స్టార్ హీరో డేట్స్ దొరికాయి, నాన్ థియేట్రికల్ ద్వారా సేఫ్ అయిపోయారు. అందుకే దీన్ని బెస్ట్ డీల్ అని చెప్పవచ్చు.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLICATIONS D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, PRAKASAM, ANDHRA PRADESH - 523001 and published at Plot No: 29, H.NO: 1-24-725, Sri Gayatri Nilayam, Dwaraka Nagar, Tirumalagiri, Secundrabad, Telangana. Editor : GANTYADA APPARAO. PRGI Registration No. "TGTEL/25/A3106". e-mail : editorpenpower@gmail.com, Mobile: 9059465965